



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 29-12-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 94 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## రాష్ట్రవ్యాప్తంగా పట్టాల పండుగ

- ఇళ్ల పట్టాలు నిరంతర ప్రక్రియ
- దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో ఇంటి స్థలం కేటాయింపు
- టిడ్కో ఇళ్ల వల్ల ప్రభుత్వంపై 4,250 కోట్ల రూపాయల అదనపు భారం
- ప్రస్తుతం డీ పట్టాలు.. త్వరలోనే అన్ని హక్కులు కల్పిస్తాం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





చిత్తూరు : శ్రీకాళహస్తి(మం) ఊరందూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు' పథకం ప్రారంభించారు. ఊరందూరులో 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు' పైలాన్‌ని ఆవిష్కరించారు. తొలి విడతలో నిర్మించనున్న ఇళ్ల పనులను సీఎం జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 'రాష్ట్ర వ్యాప్తంగా నేడు పండుగ జరుగుతోంది. సొంతిళ్లు లేని నిరుపేదల్లో చిరునవ్వు కనిపిస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా 30.75లక్షల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తున్నాం. తొలి దశలో 15.60 లక్షల ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నాం. శ్రీకాళహస్తిలో 7 లక్షల రూపాయల విలువైన ప్లాట్‌ను అక్కాచెల్లెమ్మలకు ఇస్తున్నాం'

తరువాయి 2లో..

## తొలి డ్రైవర్ రహిత మెట్రో రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: దేశంలో మొదటి డ్రైవర్ రహిత మెట్రో రైలును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఢిల్లీ మెట్రో కారిడార్‌లోని మెజెంటా లైన్‌లో డ్రైవర్ రహిత రైలును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతికి అంకితం చేశారు. దీంతోపాటు నేషనల్ మొబిలిటీ కార్డును (ఎన్‌సీఎంసీ) కూడా ప్రారంభించారు. అనంతరం పీఎం మోదీ మాట్లాడుతూ నగరీకరణ సవాల్‌గా కాకుండా అవసరంగా భావిస్తున్నామని చెప్పారు. ఢిల్లీ.. 130 కోట్లకుపైగా జనాభా కలిగిన, అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటైన, వ్యూహాత్మక శక్తిగా ఎదుగుతున్న దేశానికి రాజధానిగా ఉన్నది. ఈ ప్రతిష్ఠ ఇక్కడ ప్రతిబింబించాలని చెప్పారు. మనందరం కలిసి పనిచేస్తే ప్రజల జీవితాలు మెరుగుపడుతాయని, నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ మెట్రో కారిడార్‌లోని మెజెంటా లైన్‌లో జనక్‌పురి వెస్ట్-బొటానికల్ గార్డెన్‌లో మొత్తం 37 కిలోమీటర్ల మేర ఈ రైలు నడువనుంది. 2021 మధ్యనాటికి ఢిల్లీ మెట్రోలోని 57 కిలోమీటర్ల పింక్ లైన్‌లో కూడా ఈ సర్వీసులు ప్రారంభం కానున్నాయి.

త డ్రైవర్ లేకుండా నడిచే రైళ్లు ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 7 శాతం మాత్రమే ఉన్నాయి.

## ఏపీ సర్కార్ కీలక ఉత్తర్వులు..

### ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల

విజయవాడ: ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్రం ఆమోదంతో ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం.. ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి మాట్లాడుతూ, ప్రత్యేక ఎస్టీ కమిషన్ కోసం ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి..

తరువాయి 2లో..

## రుషికొండ బీచ్ లో బ్లూ ఫ్లాగ్ పతాకావిష్కరణ

### పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మధురవాడ : ప్రపంచ పరిశుభ్ర బీచ్ ల జాబితాలో ఆంధ్రప్రదేశ్ నుంచి రుషికొండ బీచ్ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేసారు. సోమవారం నాడు రుషికొండ బీచ్ నుండి కేంద్ర పర్యావరణ శాఖా మంత్రి ప్రకాష్ జవదేకర్ వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు. డిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకాష్ జవదేకర్ దేశంలో ఎంపిక కాబడిన 8 బీచ్ లలో బ్లూ ఫ్లాగ్ పతాకావిష్కరణను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపిక కాబడిన విశాఖపట్నం జిల్లాలోని రుషికొండ బీచ్ లో రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు బ్లూ ఫ్లాగ్ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ కు రాష్ట్రం నుండి రుషికొండ బీచ్ ఎంపికైందని తెలిపారు. పర్యావరణ విద్య, సమాచారం, స్నానం చేసే నీటి నాణ్యత, పర్యావరణ నిర్వహణ, పరిరక్షణ, బీచ్ లలో భద్రత, సేవలు లాంటి 33 ప్రమాణాలను పరిశీలించి ఎంపిక చేస్తారని తెలిపారు. ఇంకా రాష్ట్రంలోని 9 బీచ్ లు 1.విశాఖ జిల్లాలోని ఎర్రమట్టి దిబ్బలు , 2. గుంటూరు లోని సూర్యలంక, 3. తూర్పు గోదావరి లోని కాకినాడ, 4. చింతల మోరి, 5. పశ్చిమ గోదావరి లోని పేరుపాలెం, 6. ముల్లపర్రు, 7. కృష్ణాలోని మంగినపూడి, 8. ప్రకాశం లోని రామాపురం, 9. నెల్లూరు జిల్లాలోని మైపాడు బీచ్ లను కూడా అభివృద్ధి చేయాలని కేంద్ర పర్యావరణ శాఖా మంత్రిని కోరారు. బ్లూ ఫ్లాగ్ గుర్తింపు వలన అంతర్జాతీయ పర్యాటకులు వస్తారని తెలిపారు.






ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పర్యాటకరంగ అభి వృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. నూతన పర్యాటక పాలసీని కూడా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. 12 ప్రాంతాలలో 5 లేదా 7 నక్షత్రాల హెూటల్ లను తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం ఆథారిటి సిఇఓ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్, జిల్లా పర్యాటక శాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యూకే నుంచి వచ్చిన 11 మందికి కరోనా

అమరావతి: యూకే నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు వచ్చిన వారి సంఖ్య 1363కి చేరింది. యూకే నుంచి ఏపీ వచ్చిన వారు.. వారి కాంటాక్ట్స్‌లో 23 మందికి కరోనా పాజిటివ్‌గా గుర్తించారు. ఇప్పటివరకు 1,346 మందిని అధికారులు ట్రేస్ చేయగా, మరో 17 మంది కోసం ట్రేసింగ్ ఆపరేషన్ కొనసాగుతుంది. యూకే నుంచి వచ్చిన వారిలో ఇప్పటివరకు 11 మందికి కరోనా నిర్ధారణ అయ్యింది. అనంతపురం, నెల్లూరులో ఒక్కొక్కరు, తూర్పుగోదావరి జిల్లాలో ఇద్దరు, కృష్ణాలో ముగ్గురు, గుంటూరులో నలుగురికి పాజిటివ్‌గా తేలింది.

యూకే నుంచి ఏపీ వచ్చిన వారి కాంటాక్ట్స్‌లో 5,784 మందికి పరీక్షలు నిర్వహించారు. యూకే రిటర్న్‌తో కాంటాక్ట్ అయిన 12 మందికి పాజిటివ్‌గా గుర్తించారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే ఎనిమిది మందికి పాజిటివ్ కాగా, తూ.గో.జిల్లాలో ముగ్గురికి, నెల్లూరులో ఒకరికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.




## కోవిడ్ నిబంధనల గడువు పొడిగించిన కేంద్రం

దిల్లీ: దేశంలో కరోనా వైరస్ కట్టడికి విధించిన మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. జనవరి 31వరకూ కొవిడ్ ఆంక్షలు అమలులో ఉంటాయని స్పష్టం చేస్తూ కేంద్ర హెూంమంత్రిత్వశాఖ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సోమవారం ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలే జనవరి 31వరకు వర్తిస్తాయని స్పష్టం చేసింది. భారత్‌లో కరోనా కేసులు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ప్రపంచ వ్యాప్తంగా కేసుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకతను గుర్తుచేసింది. బ్రిటన్‌లో కలకలం సృష్టించిన కరోనా కొత్త వైరస్ వ్యాప్తిని దృష్టిలో ఉంచుకొని నిరంతరం నిఘా, వైరస్ కట్టడికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది.

కంటైన్‌మెంట్ జోన్‌ల గుర్తింపు, ఆయా జోన్‌లలో కఠినంగా వ్యవహరించాలని రాష్ట్రాలను కోరింది. వైరస్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో నిర్దేశించిన నియంత్రణ చర్యలు కచ్చితంగా పాటించాలని తెలిపింది. నవంబర్ 25న కేంద్ర హెూంశాఖ, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ విడుదల చేసిన మార్గదర్శకాలనే రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు కఠినంగా అమలు చేయాలని స్పష్టంచేసింది.

# స్థాయిని మరచి వ్యాఖ్యలు చేస్తే సహించం

## వైయస్ఆర్‌యస్‌యు విశాఖ పార్లమెంట్ ప్రెసిడెంట్ బి.కాంతారావు



విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీకి చెందిన ఆరేటి మహేష్ అనే వ్యక్తి గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ విజయసాయిరెడ్డిని వై.యస్.ఆర్.సిపి. తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, అక్కరమాని వెంకట్రావ్ గారిపైన చేసిన విమర్శలను ఖండిస్తూ వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు లాసన్స్ బే కాలనీలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సందర్భంగా తెలియజేయటం ఏమనగా మా నాయకులని ఎవరైతే విమర్శించారో వారి చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి. ఆంధ్రాయూనివర్శిటీ ప్రొఫెసర్లు, వి.సి.లు, ప్రిన్సిపాల్స్, డీన్‌లు, డైరెక్టర్‌లు ఎవరిని అడిగిన నీ అక్రమాలు, అన్యాయాలు కథలు, కథలుగా చెబుతారు. అవతలి వారిని విమర్శించే ముందు మీ అక్రమ చరిత్ర గుర్తు చేసుకోండి. ఈ సందర్భంగా నేను వెలగపూడి రామక్రిష్ణబాబుకి ఒకటే చెబుతున్నాను.ఆరేటి మహేష్ అనే వ్యక్తిని అడ్డు పెట్టుకొని మా పార్టీ పెద్దలను, ప్రభుత్వాన్ని విమర్శించటం మానుకోండి. మీరు నిజంగా రాజకీయం చేయాలంటే డైరెక్టుగా విమర్శించండి. నీవు తప్పు చేయకపోతే మీడియా వాళ్ళు నీ అభిప్రాయం అడిగితే, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఆగ్రహం వ్యక్తం చేశావు. నీవు సక్రమమైన వ్యక్తివి అయితే అలా ఎందుకు చేస్తావు. మా పార్టీ పెద్దల సవాలును ఎదుర్కొనలేక ఇంట్లో దాక్కున్నావు. మా వాళ్ళపై విమర్శలు చేసే అర్హత నీకు లేదు. నీవు ప్రమాణం చేయడానికి మా పార్టీ నాయకులెందుకు. నీవే సాయిబాబా గుడి దగ్గర ప్రమాణం చేసి నీ నిజాయితీని నిరూపించుకో. రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి రాజకీయ చతురతను మెచ్చి ప్రధాని నరేంద్రమోడి ప్రశంసించారు. అలాంటి వ్యక్తి కాలిగోటికి మీరు సరిపోరు. విశాఖపట్నంలోని ప్రభుత్వ భూములను పరిరక్షణకు కంకణం కట్టుకున్నందుకు టీడీపీ చౌకబారు విమర్శలు చేస్తుంది అన్నారు. పూలే, అంబేడ్కర్ వాదినని చెప్పుకునే నీవు రాజకీయంగా ఎదుగుతున్న బి.సి.లను విమర్శించటం తగునా. అక్కరమాని ఫ్యామిలీ స్థానికంగా బలమైన నాయకులను బలహీనం చేయాలని విమర్శిస్తున్నారు. భవిష్యత్‌లో వెలగపూడి ఓడించే సత్తా అక్కరమాని కుటుంబానికి ఉంది. అవతలివారిని విమర్శించే ముందు మీరు ఆత్మవిమర్శ చేసుకోవాలి. తరతరాలుగా ఆస్తులు ఉన్న కుటుంబం వారిది. జిల్లా పరిస్థితులపై వారికి పూర్తి పట్టు ఉంది. ప్రజా సంక్షేమం కోసం, సేవా కార్యక్రమాల కోసం ఆస్తులు అమ్ముకున్న చరిత్ర వారిది. అటువంటి వారిని విమర్శిస్తే సహించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నమ్మి భరత్, బి.నిషేక్, నవీన్‌దాస్, మాధవరెడ్డి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

---

మొదటి పేజీ తరువాయి

# రాష్ట్ర వ్యాప్తంగా పట్టాల పండుగ

అన్నారు.

అమ్మ ఒడి, చేయూత, వసతి దీవెన వంటి పథకాల ద్వారా నేరుగా మహిళలకే నగదు అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. అవినీతికి తావు లేకుండా నేరుగా అక్కాచెల్లెమ్మల ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నాం అన్నారు సీఎం జగన్. అలానే ఇళ్ల పట్టాలను నిరంతర ప్రక్రియగా మార్చామని.. అర్హులైనవారు దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో.. ఇంటి స్థలం కేటాయించేలా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సహా మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. లే అవుట్ విస్తీర్ణం బట్టి పార్క్‌లు, అంగన్‌వాడీలు, విలేజ్ క్లీనిక్‌లు, ఆర్‌బీకేలు ఏర్పాటు చేస్తాం. 224 చదరపు అడుగుల నుంచి 340 చదరపు అడుగులకు విస్తీర్ణం పెంచాం. 300 చదరపు అడుగులు ఉన్న టిడ్కో ఇళ్లను ఒక రూపాయికే అందిస్తున్నాం. టిడ్కో ఇళ్లను పూర్తి చేసేందుకు 9వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నాం' అన్నారు. 'లక్షా 43వేల మంది టిడ్కో లబ్ధిదారుల్లో ఒక్కరు మాత్రమే చంద్రబాబు స్కీం కావాలన్నారు. 365, 430 చదరపు అడుగుల టిడ్కో ఇళ్లల్లో.. 50శాతం లబ్ధిదారుల వాటాను ప్రభుత్వమే చెల్లిస్తుంది. దీనివల్ల ప్రభుత్వంపై 4,250 కోట్ల రూపాయల అదనపు భారం పడుతోంది' అన్నారు సీఎం జగన్. ఇక 'ఇళ్ల స్థలాల పంపిణీలో కులం, మతం, పార్టీ వంటి బేధాలు చూడలేదు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిని అందిస్తున్నాం. పారదర్శకతలో భాగంగా లబ్ధిదారుల జాబితతాను గ్రామ సచివాలయంలో పెడుతున్నాం' అని తెలిపారు.

**ఇళ్ల నిర్మాణానికి మూడు ఆప్షన్లు ఇచ్చాం**

ఇక ఇళ్ల నిర్మాణానికి మూడు ఆప్షన్లు ఇచ్చామన్నారు సీఎం జగన్. మొదటి ఆప్షన్‌లో నిర్మాణ సామాగ్రి, లేబర్ ఛార్జీలను లబ్ధిదారులకు ఇస్తాం. రెండో ఆప్షన్‌లో నిర్మాణ ఖర్చులను పురోగతి వారీగా డబ్బులు చెల్లిస్తాం. మూడో ఆప్షన్‌లో పూర్తిగా ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి లబ్ధిదారులకు

అందిస్తాం అని తెలిపారు. లబ్ధిదారుల పేరుతోనే ఇంటి రిజిస్ట్రేషన్ చేయించాలనుకున్నాం అన్నారు. చంద్రబాబు అండ్ కో కుట్రలతో రిజిస్ట్రేషన్‌లు జరగలేదని తెలిపారు. ప్రస్తుతం లబ్ధిదారులకు కేవలం 'డి' పట్టాలు మాత్రమే ఇస్తున్నామని.. న్యాయపరమైన చిక్కులు తొలగిపోగానే లబ్ధిదారులకు అన్ని హక్కులు కల్పిస్తామన్నారు. డిసెంబర్ 25న ఇళ్ల పట్టాలు పంచుతామని తెలిసి 24న కోర్టుకు వెళ్లారు.. చంద్రబాబు ఎంత దుర్మార్గంగా ఆలోచిస్తున్నారో దీన్ని బట్టే తెలుస్తుందని జగన్ మండి పడ్డారు. పులివెందులలో ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా కోర్టు ద్వారా స్టే తెచ్చారు. అమరావతిలో 54వేల మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామంటే.. సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. విశాఖలో 1.84లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇద్దామనుకుంటే.. ఇళ్ల పట్టాల కోసం ల్యాండ్ పూలింగ్ చేస్తే భూమి ఇచ్చినవారికి.. లబ్ధిదారులకి సంబంధం లేని వారు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. రాజమండ్రిలో ఆవా భూముల పేరుతో కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. ప్రభుత్వ భూములను కూడా పేదలకు కేటాయించకుండా అడ్డుకుంటున్నారు. న్యాయపరమైన సమస్యలు పరిష్కారం కాగానే మిగిలిన వారందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని సీఎం జగన్ స్పష్టం చేశారు.

# ఏపీ సర్కార్ కీలక ఉత్తర్వులు..

గిరిజనులకు ఇచ్చిన హామీ నెరవేర్చారని, గిరిజన హక్కులు కాపాడేందుకు ఎస్టీ కమిషన్ తీసుకొచ్చారని ఆమె తెలిపారు. సీఎం జగన్‌కు గిరిజనులంతా రుణపడి ఉంటారని పుష్పశ్రీవాణి పేర్కొన్నారు.

---

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



శ్రీకాకుళం : పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపురం లక్ష్మీ నగర్, నాయుడుకాలనీ , పాతినవారి పేట, బొడ్డేపల్లి పేట 8 వార్డులకు చెందిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సోమ వారం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసన సభాపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా దాదాపు 815 పట్టాలను పేదలకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ పేద ప్రజలకు గూడు కల్పంచాలనే ఆశయంతో ఇళ్ళ స్థలాల పంపిణీ ప్రారంభించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30,75,755 మంది అక్కా చెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలో 1.50 సెంట్లు, పట్టణ ప్రాంతంలో ఒక సెంటు భూమిని జగనన్న ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.23,535 కోట్ల మార్కెట్ విలువగల 68,361 ఎకరాల భూమిని ఉచిత ఇళ్ళ పట్టాలుగా పంపిణీ జరుగుతుందని గుర్తు చేసారు. రాష్ట్రంలోని పేదలందరికి శాశ్వత గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో రూ.50,940 కోట్ల అంచనా వ్యయంతో రెండు దశల్లో 28.30 లక్షల ఇళ్ళ నిర్మాణం చేపట్టుటకు ప్రభుత్వం సంకల్పించిందని అందులో మొదటి దశలో రూ. 28,080 కోట్ల అంచనా వ్యయంతో 15.60 లక్షల ఇళ్ళ నిర్మాణానికి నేడు శ్రీకారం చుట్టడం జరిగిందని వివరించారు.


రాష్ట్ర వ్యాప్తంగా 17,005 వై.యస్.ఆర్ జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.21.345 కోట్ల విలువైన 2.62 లక్షల టిడ్కో గృహాల సేల్ అగ్రిమెంట్లను కూడా అక్కాచెల్లెమ్మలకు నేడు అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, హౌసింగ్ అధికారులు వర్మ, బొడ్డేపల్లి కోటేశ్వరరావు, స్థానిక నాయకులు జే.జే.మోహన్ రావు, జే.కే.వెంక బాబు,

బొడ్డేపల్లి అజంత కుమారి, అల్లంశెట్టి ఉమామహేశ్వర రావు, పొన్నాడ చిన్నా రావు తదితరులు పాల్గొన్నారు.

---

# "ఇ-స్పందన" నిర్వహించిన జివిఎంసి అదనపు కమిషనర్ రమణి



విశాఖపట్నం : పట్టణ పరిధిలో కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుండడం వలన ప్రజల వద్ద నుండి విన్నపములు నేరుగా స్వీకరించేందుకు అవకాశము ఉండుటలేదు. కావున, దీన్ని దృష్టిలో పెట్టుకొని అంతర్జాల సహాయముతో ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల వద్ద నుండి విన్నపములు సోమవారం ఇ-స్పందన కార్యక్రమంలో జి.వి.ఎం.సి. అదనపు కమిషనర్ రమణి స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ఫిర్యాదులపై వివరణ ఇస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అదనపు కమిషనర్ తెలిపారు. ఇ - స్పందన కార్యక్రమంలో పట్టణ పరిధిలో పలు ప్రాంతాల నుండి మొత్తము 14 ఫిర్యాదులు

రాగా, దీనిలో ప్రజారోగ్య బీ వెటరినరీ విభాగానికి06, ఇంజినీరింగ్ విభాగానికి 04, పట్టణ ప్రణాళికా విభాగానికి %--% 04 చెందినవి. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ వీటిపై తగుచర్యలు తీసుకునే నిమిత్తం సంబందిత అధికారులకు పంపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనరు వి. సన్యాసి రావు, డి.సి.(ఆర్.) రమేష్ కుమార్, జాయింట్ డైరెక్టర్ (అమృత్) విజయ భారతి, సిటీ ప్లాన్నర్ ప్రభాకర్, డి.సి.ఆర్. ఫణిరాం, జాయింట్ డైరెక్టర్ (అమృత్) విజయ భారతి,అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యాన శాఖ) ఎం. దామోదర రావు, డి.పి.ఓ. చంద్రిక, యు.సి.డి.(ఎ.పి.డి.) సూర్యకళ, తదితరులు పాల్గొన్నారు.

---

# ఈ నెల30న ఇళ్ల స్థలాల పంపిణీ

**హాజరుకానున్న ఎంపీ, ఎమ్మెల్యేలు మాధవి, భాగ్యలక్ష్మీ**


కొయ్యూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం కొయ్యూరు మండలం రావణాపల్లి గ్రామంలో ఈ నెల 30న అరకు ఎంపి గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ చేతుల మీదుగా నిర్వహిస్తామని మండల వైసిపి నాయకులు తెలిపారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

---

# శిలువ పేరుతో భక్తుల మనోభావాలు దెబ్బతీయొద్దు

*- టీటీడీ హెచ్చరిక*

*- తాళ పత్ర నిధి ఫేస్‌బుక్ యూఆర్‌ఎల్, ఇతరులపై పోలీసు కేసు*




తిరుమల: శ్రీవారి ఆలయ ప్రాకారంపై పూర్ణ కలశ ఆకారంలో ఉన్న విద్యుత్ అలంకరణను శిలువగా మార్ఫింగ్ చేసి తాళ పత్ర నిధి ఫేసుబుక్ యూ ఆర్ ఎల్ సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం పోస్ట్ చేసింది. శ్రీవారి ఉత్సవాలు జరుగుతున్నప్పుడు హనుమంత, గరుడ, పూర్ణకుంభ అలంకరణలు చేయడం కొన్ని దశాబ్దాలుగా వస్తోంది. పవిత్రమైన కళశంను శిలువ గా మార్ఫింగ్ చేసి కుట్ర పూరితంగా దుష్ప్రచారం చేసింది. ఇది భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఉంది. పవిత్రమైన ఆలయానికి సంబంధించి, భక్తుల్లో ఆందోళన రేకెత్తించేలా ఇలా దుమారం చేయడం తగదు. ఈ పోస్ట్ పెట్టిన తాళ పత్ర నిధి ఫేసుబుక్ యూ ఆర్ ఎల్ , ఇతరులపై పోలీసు కేసు నమోదు చేయడం జరిగింది. హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కొలువైన తిరుమల క్షేత్రం పై తరచూ కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తుండటం వలన కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. తిరుమల ప్రతిష్టను దెబ్బతీసే వారిని ఉపేక్షించబోమనీ, ఇలాంటి వారిపై టీటీడీ చట్ట పరంగా చర్యలు తీసుకుంటుందని హెచ్చరిస్తోంది.

---

# తెలుగు జాతి మరచిపోలేని గాయకుడు ఎస్ పీ బాలసుబ్రహ్మణ్యం




విశాఖపట్నం : తెలుగు జాతి మరచిపోలేని గాయకుడు ఎస్ పీ బాలసుబ్రహ్మణ్యం అని స్థానిక గాయకుడు తులసి భాస్కర్ అన్నారు.సోమవారం విశాఖ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గానగంధర్వుడు బాలు శిష్యుడనని,ప్రపంచ వ్యాప్తంగా బాలు అభిమానులను అలరించేవిధంగా దొరకునా ఇటువంటి సేవ పేరిట సంగీత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జనవరి మూడవతేదీన విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియంలో సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బాలుగారి పాట తులసి భాస్కర్ నోట అనే కార్యక్రమంతో సంగీత ప్రియులను అలరించేవిధంగా రూపొందించామని తెలిపారు.బాలు ఆలపించిన అనేక సూపర్ హిట్ పాటలతో సంగీత ప్రియులను ఉర్రుతలూగిస్తామని తెలిపారు.హరిత ఎంటర్ప్రైసెస్‌అధినేత మేడపాటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ సంగీత సామ్రాజ్యంలో సుస్థిరస్థానం సంపాదించుకున్న తెలుగు వాడైనా బాలు కు నివాళి అర్పించేవిధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.బాలు అభిమానిగా ఈ కార్యక్రమానికి తగిన సహాయం చేస్తున్నట్లు తెలిపారు.స్థానికుడైన తులసి భాస్కర్ తన వాయిద్య బృందంతో బాలు అభిమానులను,సంగీతప్రియులను అలరించడానికి ముందుకురావడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో అనేమమంది స్థానిక,ప్రతిభ కల గాయకులు పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను అతిధుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఎస్కేఎమ్‌ఎల్ కాలేజీ చైర్మన్ నాగేశ్వరరావు,జనార్దన్,భాను ప్రదీప్,కరుణాకర్ లు పాల్గొని కార్యక్రమ వివరాలు తెలిపారు.


---

# కోవిడ్ టీకాలకు సిద్ధం కావాలి

## ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని

*- ముందుగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి - కరోనా పూర్తిగా తగ్గేందుకు చర్యలు ముమ్మరం*

*- కరోనా పరీక్షలు విస్తృతంగా చేయాలి*




విశాఖపట్నం : కరోనా టీకాలు వేయడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీలం సాహ్ని అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు వైద్య అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజలందరికీ టీకాలు వేసేందుకు కార్యాచరణ ప్రణాళికను ముందుగా రూపొందించుకోవాలన్నారు. వేక్సీన్ వేసేందుకు ముందుగా తీసుకోవాల్సిన చర్యలు, వ్యాక్సిన్ వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి, వ్యాక్సిన్ ను భద్రపరచడం, రవాణా రోజుకు ఎంతమందికి వేయాలి మొదలైనవన్నీ ముందుగా ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. అంతకు ముందు రాష్ట్రంలో ఉన్న కరోనా పరిస్థితులపై ఆమె పరిశీలన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కరుణ తగ్గుముఖం పడుతున్నప్పటికీ అజాగ్రత్తగా ఉండరాదన్నారు. నిత్యం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను గమనించాలన్నారు. ముఖ్యంగా విదేశాల నుండి వచ్చే వారిపై నిఘా వుంచి వారిని పరీక్ష చేయడం తదితర చర్యలు చేపట్టాలన్నారు.



ఈ కాన్ఫరెన్స్ లో విశాఖపట్నం నుండి జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ బి. కృష్ణా రావు జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి కార్యకర్తలు కష్టించి పని చేయాలి




లంకెలపాలెం : రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు కష్టించి పని చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బండారు అప్పలనాయుడు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం రౌతు దేవుడమ్మ కళ్యాణమండపంలో ఏర్పాటు ఏర్పాటు చేసిన పార్టీ సంస్థాగత ఎన్నికల విస్తృతస్థాయి సమావేశం వహించారు. 79 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టించి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బోండా అప్పారావు మాస్టారు, కర్రీ రామ జోగి నాయుడు, కరణం సత్యారావు, ఎర్ర కోటేశ్వరరావు, బొబ్బలి సూర్యనారాయణ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలగించిన కోవిడ్ వారియర్స్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**- సిఐటియు**

విశాఖపట్నం : కరోనా విస్తృత సమయంలో ప్రజలకు ఐద్యసేవలు అందించేందుకు కోవిడ్ స్టాఫ్ నర్సులను కాంట్రాక్టు పద్ధతిల్లో రాష్ట్ర ప్రభుత్వం నియమించుకొని ప్రజలకు కరోనా సేవలు అందించారు. అత్యవసర పరిస్థితుల్లో వీరిని విధుల్లోకి తీసుకొని, వారి యొక్క సేవలను తీసుకుఒని అర్ధంతంగా వీరిని విధుల నుంచి తొలగించడం అన్యాయం. అలాగే 4 నెలల నుంచి రావాల్సిన జీతాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా చూస్తోంది. వీరు చేసే సేవలు గుర్తించకుండా వీరి పట్ల దుర్మార్గంగా వ్యవహరించడం సరికాదు. తొలగించిన కోవిడ్ -19 వారియర్స్‌ను విధుల్లోకి తీసుకోవాలని, జీతాలు చెల్లించాలని, ఉద్యోగభద్రత కల్పించాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. కోవిడ్ వారియర్స్ చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది.



*దివంగత మహానేత క్రీ.శే. ద్రోణంరాజు సత్యనారాయణ 15వ వర్ధంతి సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ బాలయ్య శాస్త్రీ లే ఔట్ దగ్గర సింధురా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో పాల్గొని నివాళులర్పించిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్*

# రౌడీ షీటర్ హత్య కేసును చేధించిన పోలీసులు

## ముగ్గురు నిందితులు అరెస్ట్

విశాఖపట్నం : రెండు రోజుల ఆరిలోవ లో జరిగిన రౌడీ షీటర్ కోరాడ సాయి కుమార్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ విషయమై ద్వారకా ఏసీపీ మూర్తి.. ఎంవీపీ కాలనీలోని టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 26 వ తేదీన.. బైక్ పై వెళ్తున్న రౌడీ షీటర్ సాయి ను అడ్డగించి రియాజ్, పండు అనే ఇద్దరు వ్యక్తులు రాడ్ తో దాడి.. కత్తితో మెడ కోయడంతో సాయి తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు పై కుప్పకూలిన సాయిని చికిత్స కోసం స్థానికంగా ఉన్న పినకిల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడన్నారు. ఈ కేసుకు సంబంధించి రియాజ్,బడ్డు,పండు నిందితులు ను అదుపులోకి తీసుకున్నామన్నారు. కాగా నిందితుల్లో ఒక మైనర్ ఉన్నాడ ని తెలిపారు. హత్యకు గురైన వ్యక్తి.. నిందితుల్లో ముగ్గురు స్నేహితులు కావడం గమనార్హం. అయితే ఆ ముగ్గురితో స్నేహం వద్దని సాయి భార్య అతనికి చెప్పడంతో..



స్నేహితులను సాయి దూరం పెట్టడం ప్రారంభించాడు. చెడు తిరుగుళ్ళు తిరగవద్దు అని కూడా చెప్పడంతో.. నిందితులు సాయి పై కక్ష పెంచుకున్నారు. అందరి ముందు తమను సాయి అవమానించారంటూ.. అతడిని అంతం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమం లోనే రాత్రి దాడికి పాల్పడ్డారు. ఇదిలా ఉండగా దాడికి ఉపయోగించిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై రౌడీ షీట్ తెరుస్తామని తెలిపారు.

# నేటి నుంచి ఆసెట్, ఆఈట్ వెబ్ కౌన్సెలింగ్

## ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ.నాయుడు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : అనుబంధ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఆసెట్, ఆఈట్ ప్రవేశాలకు వెబ్ఆప్షన్లకు ఈ నెల 29 నుంచి అవకాశం ఇస్తున్నట్లు ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు తెలిపారు. సైన్స్ కోర్సుల వారు ఈ నెల 29, 30వ తేదీలలో, ఆర్ట్స్ విభాగాల వారు ఈ నెల 31, జనవరి 1వ తేదీలలో, పరీక్ష అవసరం లేని కోర్సులవారు జనవరి 2వ తేదీన, ఆసెట్‌లో అన్ని కోర్సుల్లో మిగిలిన విద్యార్థులు జనవరి 3వ తేదీన వెబ్ ఆప్షన్లు ఇవ్వవలసి వస్తోంది. ఆఈట్ కోర్సుల్లో ప్రవేశాలకు జనవరి 4,5 తేదీలలో వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. జనవరి 6న సీట్లు కేటాయింపు.... వెబ్ ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకు సీట్లు జనవరి 6న కేటాయిస్తారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులు జనవరి 7 నుంచి 12 తేదీల వరకు నిర్ణీత ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. జనవరి 18, 19 తేదీలలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు సంబంధిత కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాలి. జనవరి 20వ తేదీనుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ తరగతులు ప్రారంభం అవుతాయన్నారు.

# ప్రమాదానికి గురైన కల్లు గీత కార్మికుడికి నిత్యావసర సరుకులు అందజేత

గాజువాక : యారాడలో ప్రమాదానికి గురైన కల్లు గీత కార్మికుడు అండిబోయిన గణపతి కి రాష్ట్రయాత కార్పొరేషన్ డైరెక్టర్ అండిబోయిన లక్ష్మి నిత్యావసర సరుకులను అందజేశారు. శుక్రవారం వినాయక్ నగర్ కు చెందిన యాత కార్పొరేషన్ డైరెక్టర్ న్యాయవాది అండీ బోయిన లక్ష్మి యారాడ గ్రామం లో కల్లు గీత కార్మికుడు అయినా అండి బోయిన గణపతి చెట్టు మీద నుంచి పడి పోవడం వల్ల వెన్నెముక దెబ్బతిని కదల్లేని



పరిస్థితిని పెదగంట్యాడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం వాళ్ళు యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండీ బోయిన లక్ష్మి దృష్టికి తీసుకువచ్చారు. ఆమె స్పందించి ఆ కుటుంబానికి నిత్యావసరాలు బియ్యం, పప్పులు, కూరగాయలు, పళ్ళు, బట్టలు, ఇవ్వడం జరిగింది.

ఆ కుటుంబాన్ని పరామర్శించి వాళ్లకి గవర్నమెంట్ ద్వారా రావలసిన సహాయ సహకారాలు ఎమ్మెల్యే ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాళ్లకి రావలసిన ఇన్సూరెన్స్ అదే విధంగా ప్రభుత్వం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసి లబ్ధి చేకూరే విదంగా పని చేస్తామని తెలియజేశారు. ప్రభుత్వం స్పందించి నిస్సహాయ స్థితిలో ఉన్న ఈ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అండి బోయిన అప్పారావు, కల్లుగీత సంఘం ప్రెసిడెంట్ పీత సన్యాసిరావు, పూడి రమణ, అండి బోయిన నాగరాజు, పితాని పాత్రుడు, యారాడ గ్రామ పెద్దలు రెడ్డి సన్యాసి రావు, కండి పిల్లి రమణ, యారాడ గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీసాయి అశ్విని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు

భీమునిపట్నం : స్థానిక నర్సింహ స్వామి దేవాలయం వీధి లో శ్రీసాయి అశ్విని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు సత్యసాయి సంస్థల జోన్ కన్వీనర్ ఎం.సత్య సాయి ప్రారంభించినట్లు చైర్మన్ పిట్టా సాయి రాం తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వ హించినట్లు తెలిపారు. ఈ ఉచిత శిబి రంలో 243 మంది వైద్యం చేయించు కున్నట్లు హెచ్. ఆర్ హెడ్ విద్యాసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కరుణాకర్, ఎల్.రామకృష్ణ తది తరులు పాల్గొన్నారు.




# బాలభానుమూర్తికి శ్రీ కృష్ణదేవరాయ జాతీయ ఉత్తమ సేవ పురస్కారం



సింహాచలం : ఆంధ్రప్రదేశ్, అనంతపురం జిల్లా పెనుగొండ, మనం ఫౌండేషన్ మదర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో, ఈనెల 27వ తేదీ నామ రామయ్య ఫంక్షన్ హాల్ నందు జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో కృషి చేసిన 100 మందిని శ్రీ కృష్ణదేవరాయ జాతీయ ఉత్తమ సేవ పురస్కారం-2020 కి ఎంపిక చేయగా అందులో సమాజ సేవ కేటగిరీలో విశాఖపట్నం జిల్లా సింహాచలం ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త డాక్టర్. విజినిగిరి బాలభానుమూర్తిని ఎంపిక చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాలగుండ్ల శంకర నారాయణ రోడ్లు మరియు భవనాల శాఖామాత్యులు ఆంధ్రప్రదేశ్. విశిష్ట అతిథిగా టి.నిశాంతి ఐఏఎస్ సబ్ కలెక్టర్ మరియు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ పెనుకొండ.గౌరవ అతిథిగా శ్రీమతి నల్లాని రాజేశ్వరి ఛైర్ పర్సన్ బాలల సంక్షేమ సమితి డబుల్ యూసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం) విచ్చేయగా మనం ఫౌండేషన్ కె.చక్రవర్తి & మదర్ చారిటబుల్ ట్రస్ట్ కె.అశోక్ కుమార్ చేతులు మీదుగా డాక్టర్.విజినిగిరి బాలభానుమూర్తికి శ్రీ కృష్ణదేవరాయ జాతీయ ఉత్తమ సేవ పురస్కారం-2020 అందుకున్నారు.

# నర్సీపట్నం డివిజన్ లో 19,152 తొమ్మిది మందికి ఇళ్ల పట్టాలు

## రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్, ఎంపీ బి వి సత్యవతి, ఎమ్మెల్యే గణేష్

## ప్రత్యేక ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మోడల్ హౌస్.. విశాల వేదిక, శ్రమించిన అధికారులు

నర్సీపట్నం : అర్హులైన లబ్ధిదారులకు అందరికీ రూపాయికే టిడ్కో ఇళ్ళు ఇస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం నర్సీపట్నంలో ని ప్రత్యేకంగా ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. అనకాపల్లి నుండి ఎంపీ బీవీ సత్యవతి నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ వేదిక వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ... టిడిపి నాయకులు చెప్పినట్లు అవినీతి జరిగిందా...?? అని ప్రజల్ని అడిగి తెలుసుకొని ముఖ్యమంత్రికి చప్పట్లు కొట్టించారు. సబ్ కలెక్టర్ మౌర్య ఈ సందర్భంగా మాట్లాడుతూ.... డివిజన్లోని వివరాలను తెలియజేశారు. ఎవరైనా సరే అర్హులు ఉంటే తమ దృష్టికి తేవాలని పిలుపునిచ్చారు. నర్సీపట్నం ఎమ్మెల్యే ఈ నియోజకవర్గానికి అత్యధికంగా ఎనిమిది వేల ఇళ్లు తేవడం జరిగిందని మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస్ ఆయనను కొనియాడారు. ఉదయం పదిన్నర నుండి ప్రజలు రావడం మొదలుపెట్టారు. మధ్యాహ్నం 3 గంటల వరకు సభాస్థలి వద్ద ప్రజలు ఉన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వైఎస్సార్ సీపీ నాయకులు చర్యలు తీసుకున్నారు. ప్రత్యేకంగా వారి ప్లాట్లకు తీసుకెళ్లి, వారి స్థలాల్లో వారిని ఉంచి, వారికి పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తాసిల్దార్, ఎం పి డి ఓ, ఐసిడిఎస్ సిడిపిఓ, పట్టణ పోలీసులు సహకరించి కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేశారు. ముఖ్యంగా రెండు రోజుల్లోనే అక్కడ వాతావరణం మార్చే విషయంలో పనులు చేయించడానికి కాంట్రాక్టర్ చేసిన కృషిని అందరూ ప్రశంసించారు



వేదిక పై పట్టాలు పంచుతున్న మంత్రి ఎంపీ ఎమ్మెల్యే సబ్ కలెక్టర్



తనకు కేటాయించిన స్థలాన్ని చూపించి ప్లాట్ లో పట్టాలను పంపిణీ చేస్తున్న 14వ వార్డు నాయకులు పెదిరెడ్ల శ్రీను

# ఆర్ఎస్ఎ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మధురవాడ : మదర్ థెరిస్సా ను ఆదర్శంగా తీసుకుని పేదలకు సేవే లక్ష్యంగా స్థానిక యువత స్థాపించిన ఆర్.ఎస్.ఎ. వెల్ఫేర్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి. జీవీఎంసీ జోన్-1పరిధిలో 5,7వార్డు పరిధి స్వతంత్ర నగర్ లో ఆర్.ఎస్ ఎస్ అధ్యక్షుడు పోలిమాటి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును జోన్-1 కమిషనర్ బొడ్డేపల్లి రాము,పీ.ఎం.పాలెం పి.ఎస్.సి ఐ ఎ.రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రముఖులు వారు మాట్లాడుతూ మెడికల్ క్యాంపు ఉద్దేశం పేద ప్రజలకు అందుబాటులో ఉచితంగా వైద్యం అందించడమేనని, పేదలకు ఎంతో అవసరమైన వైద్యాన్ని, ఔషధాలను, శస్త్ర చికిత్సలను ఉచితంగా అందించడం గొప్ప విషయమని, యువత ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆర్.ఎస్.ఎ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించిన మెడికవర్ ఆసుపత్రి వైద్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళ కార్యదర్శి ఎం.లక్ష్మీరాధిక, బాలుపాత్రో జర్నలిస్ట్, వైద్య సిబ్బంది డా,జీవన్ తీగల,ఎస్. నాగేశ్వరరావు,కె.సురేష్ కుమార్,జి.సాయి కళ్యాణ్,పి. సంధ్య, జి మాణిక్యం, ఆర్.ఎస్.ఏ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దత్తి హరికృష్ణ, జీలకర్ర గణేష్, దయానంద్ వెంకి, కోశాధికారి ప్రసాద్ బాబు(బుజ్జి),వీరు,వి. సత్యనారాయణ, అర్జి కేశవ,పి. వెంకటేష్,ఎం.శశి, ఆర్.శ్రీను, డేవిడ్, చిన్న, తోటనరేంద్ర, ఉప్పాడ శివారెడ్డి పాల్గొన్నారు.



# ఉత్తరాంధ్ర రాజకీయ ప్రముఖులంతా ద్రోణంరాజు శిష్యులే

## - రాజకీయ వారసుడు శ్రీవత్స కు గుర్తింపు ఇవ్వాలి
## - ఘనంగా ద్రోణంరాజు సత్యనారాయణ వర్ధంతి వేడుకలు




విశాఖపట్నం : ఉత్తరాంధ్రలో ఈనాడు పదవులనుభవిస్తున్న అనేకమంది నాయకులు,నేతలు ఉత్తరాంధ్ర టైగర్ ద్రోణంరాజు సత్యనారాయణ తయారుచేసినవారేనని వైసీపీ నాయకుడు,మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ అన్నారు.ద్రోణంరాజు సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక సింధూర ఫంక్షన్ హాల్ లో దాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అనేకమంది అభిమానులు ద్రోణం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.దాడి మాట్లాడుతూ కాంగ్రెసు నేతగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకొని ప్రజా హృదయాలను గెలుచుకున్నారని కొనియాడారు. ద్రోణం రాజకీయ వారసుడు శ్రీవాస్తవ కు పార్టీలో మంచి గుర్తింపునివ్వాలని,ద్రోణం కుటుంబానికి అన్నివిధాలా సహకరించాలని దాడి పార్టీ అధినాయకత్వాన్ని కోరారు.ప్రతీ ఏటా తన శక్తికొలది ద్రోణం పేరుమీదుగా సేవ కార్యక్రమాలు చేస్తానని దాడి ప్రకటించారు.ముఖ్య అతిధిగా హాజరైన శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లో మచ్చలేని నాయకుడని,ఎంతోమందికి రాజకీయాల్లో ఓనమాలు నేర్పరన్నారు.మాజీ శాసనసభ్యుడు మళ్ల విజయ ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నతవిలువలు కలిగిన రాజకీయ నేత ద్రోణంరాజని కొనియాడారు.మాజీ శాసనసభ్యుడు తిప్పల గురుమూర్తిరెడ్డి మాట్లాడుతూ తనకు ద్రోణంరాజు తనకు గురుతుల్యులని ప్రజాసేవలో ఎక్కడ రాజీ పడవద్దని హితబోధ చేసేవారని గుర్తుచేసుకున్నారు.మాజీ శాసన సభ్యుడు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి నేతలవరకు అందరి అభిమానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడని కొనియాడారు.మాజీ శాసనసభ్యుడు తైనాల విజయ కుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో రాజకీయనాయకులను తయారుచేసే యూనివర్సిటీ గా గుర్తింపుపొందారన్నారు.వుడా మాజీ చైర్మన్ రవి మాట్లాడుతూ ఎన్టీఆర్ ను ఎదుర్కొని అధిష్టానం ప్రశంసలందుకొన్న ధీరుడన్నారు. బెహెరా భాస్కర రావు మాట్లాడుతూ ద్రోణం మచ్చలేని రాజకీయనాయకుడు ద్రోణంరాజు సత్యనారాయణ అని,అనేకమంది నాయకులు,కార్యకర్తలను తయారుచేసిన దిగ్గజంగా పేరొందారన్నారు.ద్రోణంరాజు శ్రీవాత్సవ మాట్లాడుతూ రాజకీయాల్లో ఏనాడూ పదవులనాశించకుండా పనిచేసిన మహా మనిషి అని,తాతగారికి,తండ్రికి ఎక్కడా చెడ్డ పేరు రాకుండా రాజకీయాల్లో రాణించాలన్నదే తన అభిమతమని తెలిపారు.

తమ కుటుంబానికి ప్రజల్లో ఉన్న పేరు ప్రఖ్యాతులు తాతగారి వల్లేనన్నారు.అనంతరం ముఖ్య అతిధుల చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేసారు.దాదాపు వెయ్యిమందికి అన్న సంతర్పణ చేసి ద్రోణం పై తనకున్న అభిమానాన్ని దాడి సత్యనారాయణ చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగ్గుపల్లి అప్పల రాజు, హేమలత,వైసీపీ నాయకులు రవి రెడ్డి,పీలా వెంకట లక్ష్మి అధిక సంఖ్యలో కార్యకర్తలు,అభిమానులు పాల్గొని ద్రోణంరాజు సత్యనారాయణ చేసిన సేవలను స్మరించుకుని నివాళులర్పించారు.

# గంధవరం లో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

## - ఎమ్మెల్యే ధర్మశ్రీ కి అపూర్వ స్వాగతం - అలరించిన రంగవల్లులు, కోలాటం ప్రదర్శన
## - పేదవాడికి గూడు ఇచ్చి నీడ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నా - చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



గంధవరం లో ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తదితరులు



ముగ్గుల పోటీలను తిలకిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : మండలంలోని గంధవరం గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సోమవారం ఆనందోత్సవాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతికి స్థానికులు ఘన స్వాగతం పలుకుతూ నీరాజనాలు అందించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మనిషికి గూడు నీడ ఎంతో అవసరమని, అలాంటి అవకాశం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి, తనకు లభించడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాల తో పనిలేకుండా అర్హత గల ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నెరవేరుస్తా మన్నారు. అనంతరం పేదలకు ఎమ్మెల్యే ధర్మ చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను అందజేశారు. అంతకుముందు స్థానిక మహిళ వేసిన ముగ్గులను తిలకించి, వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు రవికుమార్, ఎంపీడీవో దుర్గా శ్యామ్ సుందర్, ఈ ఓ పి ఆర్ డి చైతన్య, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు, వైసిపి సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు, ఏడువాక సత్య రావు, శ్రీకాంత్, బొడ్డేడ సూర్యనారాయణ, సూరి శెట్టి నాగ దుర్గ గోవిందా, అప్పికొండ లింగబాబు, వెంకన్నపాలెం మాజీ సర్పంచ్ సోము నాయుడు, మాజీ వార్డు నెంబర్ పాము అప్పలనాయుడు, మల్ల శ్రీనివాస రావు , దొడ్డి హనుమంతరావు, కూర్మ దాసు మాలి బాబు, అడ్డూరు, దుడ్డుపాలెం, గంధవరం, ముద్దుర్తి, ఎన్ కొత్తపల్లి, రాయ పు రాజుపేట, నరసాపురం తదితర గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## జీవీఎంసీ మూడో వార్డు లోని యోగ ఆశ్రమం వద్ద డ్రైనేజ్ కాంక్రీట్ పనులను ప్రారంభం

భీమునిపట్నం : స్థానిక భీమిలి యోగ ఆశ్రమం వద్ద నుండి కుమ్మరిపాలెం ప్రధాన డ్రైనేజ్ కలుపుతూ నూతనంగా ఒక డ్రైనేజ్ ని సోమ వారం మూడో వార్డ్ వైసీపీ సీనియర్ నాయకులు మైలపల్లి షణ్ముఖ రావు డ్రైనేజ్ కాంక్రీట్ పనులను ప్రారంభించారు. ఈ డ్రైనేజ్ పనులు పూర్తయితే సుమారు స్థానికంగా ఉండే వంద కుటుంబాలకు డ్రైనేజీ సమస్య తీరుతుందని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో....

వార్డు ప్రెసిడెంట్ కోండ్రు రామసూరప్పడు, బషీర్, ముఖి కృష్ణ, సూరిబాబు, తదితర స్థానిక వై సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో పట్టాల పండుగ

## - 372 మంది లబ్ధిదారులకు పంపిణీ





దేవరాపల్లి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో సువర్ణ పాలన సాగుతోందని ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు అన్నాడు. మండల కేంద్రం దేవరాపల్లిలో సోమవారం పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ ఏ ముఖ్యమంత్రి చేయని ప్రతిష్టాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టి, అన్ని వర్గాల ప్రజలకు రాజకీయాలకతీతంగా సేవలు అందిస్తున్న ఏకైక యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే సాధ్యం అయింది అన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేర్చచారన్నారు. ఏడాదిన్నర పాలనలో 99 శాతం హామీలు పూర్తి చేశారన్నారు. దేవరాపల్లి లోని సర్వే నెంబరు 20 లో ఏర్పాటుచేసిన లేఅవుట్ కు వైయస్సార్ కాలనీ గా నామకరణం చేస్తామన్నారు. దీనికి అన్ని వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. అందుకు నేను కంకణబద్ధులై పని చేస్తానని ఈ సందర్భంగా లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. స్థానిక తహసీల్దార్ జె.రమేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని కాశి పురం, బి.కింతాడ,కలిగొట్ల దేవరాపల్లి గ్రామానికి చెందిన 372 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ...

తమకు సొంతింటి కల నెరవేర్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గం ప్రత్యేక అధికారి డి. ఎస్ అనిత, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, ఎంఈఓ రవీంద్రబాబు, హౌసింగ్ డిఈ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కొప్పుల వెలమ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వరద రెడ్డి సింహాచలం నాయుడు, మండల వైయస్ఆర్ సీపీ నాయకులు కర్రీ సత్యం, ఆవు గడ్డ రామ్మూర్తినాయుడు, కోటిపల్లి నాయుడు, కె.వి.రమణ, మొల్లి కృష్ణమూర్తి, వాలేటి నాగరాజు, వేచలపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ పరిధిలో 27వ వార్డు లో గల ద్వారకానగర్ జికె.టవర్స్ లో శివ రామిరెడ్డి స్వీట్స్ 3వ బ్రాంచ్ శివ రామిరెడ్డి స్వీట్స్ అధినేతలు శ్రీనివాస రెడ్డి వారి కుమారుడు నాగార్జున రెడ్డి వారి స్వీట్ షాప్ ను విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీద ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 27వార్డ్ ప్రెసిడెంట్ మరియు కార్పొరేటర్ అభ్యర్థి నీలాపు సర్వేశ్వర రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికవేత్తకు ఘన సత్కారం



విశాఖపట్నం : ఇటీవల తెలుగు చలన చిత్ర హీరో విక్టరీ వెంకటేష్ 60వ జన్మదినోత్సవాన్ని శంకర మఠం ఎదురుగాగల పద్మశాలి భవన్ లో ఘనంగా నిర్వహించారు . వారి సంస్థ తరపున వివిధ రంగాలలో నిస్వార్థ సేవలందిస్తున్న వారిని గుర్తించారు అందులో భాగంగా విశాఖ నగరంలో ఆధ్యాత్మికంగా నేను చేస్తున్న సేవలను గుర్తించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు చేతులమీదుగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీ ఎమ్ వి రాజశేఖర్ ను ఘనంగా సత్కరించి వారి ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆలిండియా విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ అధ్యక్షులు పూర్ణచంద్రరావు విశాఖ నగర శాఖ అధ్యక్షులు అర్జీ శంకర్రావు మరియు శోభన్ బాబు ఫ్యాన్స్, నాగార్జున ఫ్యాన్స్ ,మహేష్ బాబు ఫ్యాన్స్, బాలకృష్ణ ఫాన్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ద్రోణంరాజు సత్యనారాయణ 14వ వర్ధంతి



మధురవాడ : మాజీ రాజ్యసభ సభ్యులు ద్రోణంరాజు సత్యనారాయణ 14వ వర్ధంతి సందర్భంగా సోమవారం మధురవాడ చంద్రంపాలెం కృష్ణానగర్ లేఅవుట్ లో గల ద్రోణంరాజు కళ్యాణ మండపం లో ఉన్న ద్రోణంరాజు సత్యనారాయణ విగ్రహానికి స్థానిక వైసీపీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రముఖులు మాట్లాడుతూ ద్రోణంరాజు సత్యనారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ గా, పార్లమెంటు సభ్యునిగా అలాగే రాజ్యసభ సభ్యునిగా ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు మధురవాడ ప్రాంతం అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి చేసారని వక్తలు కొనయాడారు.

ఈ కార్యక్రమంలో పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, పోతిన పైడిరాజు,, పిళ్లా లక్ష్మణ, పిళ్లా వెంకటరమణ, పీస రామారావు, పిళ్లా అప్పన్న, పిళ్లా లక్ష్మణ పాత్రుడు, రాయిన సూరిబాబు, మరియు మల్లువలస జగదీశ్వర రావు, యన్.బాబ్జి, ఆశా స్వరూప్, యస్.కె.కరీం, ప్రసాద్, మరియు క్రికెట్ టీం యువకులు తదితరులు ఉన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు వద్దు స్వీయనియంత్రణే ముద్దు

## - డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : ఇప్పుడిప్పుడే నియంత్రణలోకి వస్తున్న కరోనా వ్యాధి మన అజాగ్రత్తతో మళ్ళీ విజృభించే అవకాశం ఉంది కాబట్టి ప్రజలందరూ మంచి మనసుతో అర్థం చేసుకొని సామూహిక నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ విజ్ఞప్తి చేసారు. ఈ నూతన సంవత్సర వేడుకలకు స్వీయ నియంత్రణ పాటించాలని, తాను కూడా ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నానని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. డిసెంబర్ 31, జనవరి 1వ తేదీన తాను శ్రీకాకుళం జిల్లాలో అందుబాటులో ఉండనని, ప్రియమైన కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కరోనా మహమ్మారి పూర్తిగా కట్టడయ్యేంతవరకూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వం సూచించిన నివారణ చర్యలు పాటిస్తూనే ఉండాలని, గడచిన తొమ్మిది నెలల కాలంలో కరోనా కట్టడి కోసం ప్రతి ఒక్కరు ఐకమత్యం తో చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కొత్తరకం కరోనా వైరస్ 60 శాతం వేగంగా వ్యాప్తి చెందుతోందనే నిపుణుల సూచనలు మేరకు ఈ వేడుకలకు దూరంగా ఉంటున్నామని.. కార్యకర్తలు, అభిమానులకు ఈసారి వేడుకలకు దూరంగా ఉండటం బాధ కలిగిస్తున్నా వారంతా సహృదయంతో అర్థం చేసుకోగలరని ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు.

## గంటా నూకరాజుని అభినందించిన
## శ్రీకాకుళం జిల్లా మత్స్యకారులు సహకార సంఘం సభ్యులు

భీమునిపట్నం: తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షు డు పార్టీకి విశిష్టమైన సేవలందిం చినందుకు గాను తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు రాష్ట్రా కమిటీలో కార్యదర్శిగా స్థానం కల్పించినందుకు గాను శ్రీకాకుళం జిల్లా నుండి పలువురు మత్స్యకారుల నాయకులు, సంఘం పెద్దలు భీమిలి వచ్చి స్థానిక పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజుని శాలువా, పూలమాలతో అభినందించారు.

ఇంకా మీరు రాజకీయంగా ఉన్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తున్నామని శ్రీకాకుళం జిల్లా నుండి వచ్చిన మత్స్యకారుల నాయకులు, సహకార సంఘం అధ్యక్షులు చీకటి శ్రీరాములు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మైలపల్లి జగదీశ్వరరావు, కారి లక్ష్మణరావు, చింతపల్లి బలరాంలు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య దర్శిగా ఎన్నికైన గంటా నూకరాజు శ్రీకాకుళం జిల్లా నుండి వచ్చి అభినందనలు తెలియజేసిన పలువురు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

కష్టపడి పనిచేసిన వారికి తెలుగుదేశం పార్టీలో సరైన గుర్తింపు ఉంటుందని చెప్పడానికి నాకు వచ్చిన ఈ పదవే కారణమని అన్నారు. ఈపదవి ఒక ఆలంకార ప్రాయంగా కాకుండా ఒక బాధ్యతగా స్వీకరిస్తానని పార్టీని మరింత బలోపేతం చేయడానికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని గంటా నూకరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోడ సింహాద్రి, పుక్కళ్ళ ఎల్లారావు, అల్లిపిల్లి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.



దివంగత నేత, ఉత్తరాంధ్ర రాజకీయ ద్రోణాచార్యుడు, ద్రోణంరాజు సత్యనారాయణ 15వ వర్ధంతి సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ బాలయ్య శాస్త్రీ లే ఔట్ దగ్గర సింధురా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో పాల్గొని నివాళులర్పించిన విశాఖ పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, పశ్చిమ సమన్వయ కర్త డాక్టర్ మళ్ల విజయప్రసాద్, ద్రోణంరాజు శ్రీవత్స, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి కరణం కృష్ణ తదితరులు. అనంతరం పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

## రాజ్యాంగ పుస్తకాన్ని ఎంపీకి బహుకరణ



రాజ్యాంగ పుస్తకాన్ని బహుకరిస్తున్న దృశ్యం

కొయ్యూరు : భారతదేశం యొక్క రాజ్యాంగం పుస్తకాన్ని అరకు ఎంపి గొడ్డేటి మాధవికి విదేశ వ్యవహారాల కమిటీ చైర్మన్ పిపి చౌదరి బహుకరించారు. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ కమిటీ హాల్ జరిగిన విదేశి వ్యవహారాల కమిటీ సమావేశంలో హాజరయ్యారు. సమావేశం అనంతరం పార్లమెంట్ కమిటీ హాల్ భారతదేశం యొక్క రాజ్యాంగం పుస్తకాన్ని విదేశి వ్యవహారాల కమిటీ చైర్మన్ పిపి చౌదరి అందజేశారు.

## రైతుల పోరాటానికి మద్దతుగా కాగడాల ప్రదర్శన



కాగడాల ప్రదర్శన చేస్తున్న దృశ్యం

గొలుగొండ : ఢిల్లీలో పోరాడుతున్న రైతు ఉద్యమానికి మద్దతుగా గొలుగొండ మండలం బొడ్డడపాడు గ్రామంలో రైతులు కాగడాల ప్రదర్శన చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతు వ్యతిరేక ప్రజావ్యతిరేక వ్యవసాయ మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ శక్తి ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఒనుం శ్రీనివాసరావు, ఎస్.రాజబాబు, బి.బాలరాజు కె.పండు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పాత్ర కీలకం

- నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు



విశాఖ సిటీ: దేశాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించిన ఘనత కాంగ్రెసుకే దక్కుతుంటుందని సంకు వెంకటేశ్వరరావు అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ 136వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సోమవారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ జెండా ఎగురవేసి జండా వందనం సమర్పించారు.ఈ సందర్భంగా సంకు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ప్రజలను ముందుండి నడిపించి స్వాతంత్ర్యం సాధించారని,అనంతరం ప్రభుత్వం ఏర్పాటుచేసి దేశాన్ని అభివృద్ధి చేసిన ఘనత తమ పార్టీదేనన్నారు.దేశంలో, అనేక రాష్టాల్లో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పాటుచేసి జనరంజకముగా ఎంతో అనుభవజ్ఞులైన నాయకులతో సమర్ధవంతంగా పరిపాలించిన కాంగ్రెస్ సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. కాంగ్రెస్ పాలనలో చేసిన పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయ రంగంలో అభివృద్ధి,సాంకేతిక అభివృద్ధి వల్లే భారత దేశానికీ గుర్తింపు వచ్చిందన్నారు.బీజేపీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని,అన్నదాతలనుకూడా రోడ్డుమీదకీడ్చిన ఘనత బీజేపీ పాలకులదని సంకు దుయ్యబట్టారు.త్వరలోనే రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో,డాక్టర్ సాకే శైలజానాథ్ నాయకత్వంలో రాష్టంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని సంకు ఆశాభావం వ్యక్తం చేసారు. భోగి రమణ,మూలా వెంకటరావు, సోడాదాసుసుధాకర్,సింకా,గుత్తుల శ్రీనివాసరావు, వజ్జిపర్తి శ్రీనివాసరావు,తుమ్మల త్రినాధరావు,నూనెల పోలరావు, పరదేశి,మండలి శ్రీనివాసరావు,కస్తూరి వెంకట రావు,ఏబిన్ వర్మ,లక్ష్మి,శోభానాయుడు తదితరులు పాల్గొని కాంగ్రెస్ ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.తుమ్మల త్రినాధరావు నాయకత్వంలో దాదాపు అరవై మంది పార్టీలోచేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీ లో చేరిన జైరాం,రాజేష్,లక్ష్మయ్య లు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ మాత్రమే ప్రజాసమస్యలపట్ల అంకితభావంతో పనిచేస్తుందని,నగరంలో పార్టీ పటిష్ఠతకు శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు.పార్టీ కార్యకర్తలు అనేకమంది కోవిడ్ నిభందనుసరించి పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ వర్ధిల్లాలి అనే నినాదాలతో ర్యాలీ తో ముగించారు.

## ఘనంగా ద్రోణంరాజు సత్యనారాయణ వర్ధంతి వేడుకలు



విశాఖ సిటీ: స్వర్గీయ ద్రోణంరాజు సత్యన్నారాయణ 15వ వర్ధంతి సంధర్భంగా సోమవారం ఉదయం 9:30 గంటలకు సిరిపురం జుంక్షన్ వద్ద గల ద్రోణంరాజు సత్యన్నారాయణ కాంస్యవిగ్రహానికి ద్రోణంరాజు శ్రీవత్సవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో...

రాష్ట్ర మత్స్యకార చైర్మన్ కోలా గురువులు, మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్, పంచకర్ల రమేష్ బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ , మాజీ వుడా చైర్మన్ పీ ఎస్ ఎన్ రాజు, విశాఖ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు..

బేహరా భాస్కరరావు, రవిరెడ్డి, కార్పొరేటర్ అభ్యర్థులు, ఫాతిమా రాణి, పొలిపిల్లి జ్యోతి, ఉరికిటి నారాయణరావు, వడ్డాది రాజు, జగ్గపిల్ల అప్పలరాజు, కంటుముచ్చు తాతారావు మరియు ముఖ్య నాయకులు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు ద్రోణంరాజు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే అధీప్‌రాజ్



లంకెలపాలెం : పరవాడ మండలం లంకెలపాలెం శివారు గంగిరెడ్ల కాలనీలో సోమవారం పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అర్హులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. కాలనీలో త్రాగునీరు, రోడ్లు వంటి సమస్యలు ఉన్నాయని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో

స్థానిక నాయకులు ఇల్లపు ప్రసాదు, పూర్ణానంద శర్మ, శ్రీనివాసరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండండి

గొలుగొండ ఎస్సై ధనుంజైనాయుడు



మాట్లాడుతున్న
ఎస్సై ధనుంజయనాయుడు

గొలుగొండ : సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని గొలుగొండ ఎస్సై ధనుంజైనాయుడు అన్నారు. సోమవారం కొత్తమల్లంపేట గ్రామంలో సైబర్ నేరాల పట్ల గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఎవరు తమ ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలను తెలియజేయరాదన్నారు. ఎవరైనా ఫోన్లు చేసి ఇవన్నీ అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితి బాగుంటే భవిష్యత్తులో మరో అంతస్థును నిర్మించుకోవచ్చు

### మోటూరులో ఇళ్ళనిర్మాణాలను ప్రారంభించిన మంత్రి కొడాలి నాని

గుడివాడ : ఇళ్ళస్థల పట్టాల లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇళ్ళను నిర్మించి ఇస్తోందని, వారి ఆర్ధిక పరిస్థితి మెరుగుపడితే భవిష్యత్తులో మరో అంతస్థును నిర్మించుకోవచ్చని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. సోమవారం గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో రూ.1.80లక్షల వ్యయంతో చేపట్టే ఇళ్ళనిర్మాణాలకు మంత్రి కొడాలి నాని భూమిపూజ, శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకునేందుకు ముందుకు వస్తే ప్రభుత్వం ఐదు విడతల్లో రూ.1.80లక్షల నగదును అందజేస్తుందన్నారు. కట్టే పరిస్థితి లేకపోతే హౌసింగ్ బోర్డు ద్వారా ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందన్నారు. అలా కాకుండా లబ్ధిదారుల దగ్గరుండి ఇళ్ళు నిర్మించుకుంటామని చెబితే రూ.1.23లక్షల విలువైన భవన నిర్మాణ మెటీరియల్‌ను, కూలీలకు రూ.57వేల నగదును ఇస్తామన్నారు. రూ.1.80లక్షలతో ప్రభుత్వం నిర్మించే ఇంటిని లబ్ధిదారులు సొంతంగా నిర్మించుకోవాలంటే రూ.3లక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి రివర్స్ టెండరింగ్‌ను అమలు చేస్తున్నారని, టన్ను ఐరన్ బహిరంగ మార్కెట్లో రూ.67వేలు ఉందని, ప్రభుత్వం ద్వారా రూ.43వేలకే లబ్ధిదారులకు సరఫరా చేస్తామన్నారు.

సిమెంట్ బస్తా ధర బహిరంగ మార్కెట్లో రూ.335లు ఉందని, ప్రభుత్వం సిమెంట్ కంపెనీలతో మాట్లాడి గ్రామంలోనే రూ.225లకు అందజేస్తుందన్నారు. తలుపులు, దర్వాజాలు, కిటికీలు, ఫ్యాన్లు, లైట్లు అన్నీ కూడా రివర్స్ టెండరింగ్ ద్వారానే ప్రభుత్వం కొనుగోలు చేసి లబ్ధిదారులకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రూ.100లకు బయట మార్కెట్లో దొరికే వస్తువు ప్రభుత్వం ద్వారా కేవలం రూ.65లకే ఇస్తున్నారన్నారు. ప్రభుత్వానికి ఖర్చుల భారం తగ్గడంతో పాటు లబ్ధిదారులకు నాణ్యమైన ఇంటిని నిర్మించాలనే ధ్యేయంతో సీఎం జగన్మోహనరెడ్డి అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నారన్నారు. ఒక బెడ్‌రూం ఇంటిని ప్రభుత్వం ఉచితంగా నిర్మించి ఇచ్చిన తర్వాత భవిష్యత్తులో లబ్ధిదారుల ఆర్ధిక పరిస్థితి బాగుంటే దానిపై మరో అంతస్థును నిర్మించుకోవచ్చన్నారు.

ఈ ఇంటిని కూడా రిజిస్ట్రేషన్ చేసి అమ్ముకునే హక్కు, బ్యాంక్‌లో రుణం తీసుకునే సదుపాయం కల్పించేందుకు సీఎం జగన్మోహనరెడ్డి ప్రయత్నిస్తే దుర్మార్గులు కోర్టులకు వెళ్ళి అడ్డుకున్నారన్నారు. కోర్టులో ప్రభుత్వం పోరాటం చేస్తోందని, గెల్చిన తర్వాత ఇచ్చిన ఇళ్ళపట్టాల న్నింటినీ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, సీనియర్ నేత పాలడుగు రాంప్రసాద్, వైసీపీ రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, నందివాడ మండల అధ్యక్షుడు పెయ్యల ఆదాం, వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షుడు మేకల సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పొట్లూరి మురళి, వైసీపీ నేతలు ఇమ్మడి అశోక్‌కుమార్, గొర్రె పాండురంగారావు, గంటా సురేష్, గంటా శ్రీను, గొర్రె పూర్ణ, గద్దె రాము, పుల్లేటికుర్తి వినయ్, మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఎండీవో ఏ వెంకటరమణ, హౌసింగ్ డీఈ రామోజీ నాయక్, స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, వ్యవసాయశాఖ ఏవో త్రినాథ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మంత్రి కొడాలి నాని

# కలియుగ దైవదర్శనం ఇక సామాన్యులకు కలేనా?



తిరుపతి : ((ఆర్ఎన్ఐ) ప్రపంచం లోనే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వేంచేసిన తిరుమల చరిత్రలోనే ఆలయాన్ని షుమారు 6 నెలలకు పైగా భక్తులకు దర్శనం భాగ్యం లేకుండా చేసిన కోవిడ్ ఒకవైపు,కొన్ని నియమ నిబంధనలతో ఆలయంలో స్వామి దర్శనానికి లాక్డౌన్ సడలింపులో భాగంగా అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నప్పటికీ సవాలక్ష ఆంక్షలతో స్వామి దర్శనం సామాన్యులకు గగనంగా మారిందని పలువురు భక్తులు ఆందోళన చేస్తున్నారు.గతంలో సీనియర్ సిటీజన్లకు, చిన్నపిల్లల తల్లులకు ప్రత్యేక దర్శనం కల్పించిన అలయంలోనే అసలు దర్శనానికే వీరు రాకూడదనే ఆంక్షలు, నిభందనలుంటే వాటిని నిభసందనలు గానే ఎవరికైనా అమలు చేయాలి.కొందరికి అమలు,మరికొందరికి వెసులుబాటు ఉండరాదు. స్వామి ముందు అందరూ సమానం అని ఆలయ నిభందనలే ఉన్నాయి .స్వామికి పేద, ధనవంతుడు, పదవిలేనివారు,పదవివున్నవారు అనేభేదం లేని ఆర్తజనరక్షకుడు భక్తిపారవశ్యంతో కళ్ళుమూసుకుపోయిన సామాన్యులకు ఈ నిబంధనలు,ఆన్లైన్ బుకింగులు తెలియవు.స్వామివారిని కనులారా వీక్షించి తరించాలనే ఆకాంక్ష తప్ప!

ఈ ఆకాంక్షే వారిని తిరుమల గిరికి ప్రేరేపించి భక్తి పారవశ్యంతో చేరుకుంటే అలిపిరి వద్దే అడ్డంకి. అదేమంటే లాఠీల ఝులిపింపులు అని వార్తలు హల్చల్.తీరా నిభందనలప్రకారం చేరుకుంటే కొండపై సవాలక్ష సవాళ్లు.వైకుంఠ ఏకాదశికి ఉత్తరద్వారం ఆరోజు లేదంటే మిగులుంటే మరుసటి రోజు .ఈసారి ఏకంగా 10 రోజులు. ఈ సందర్భంగా 300 బ్రేక్ దర్శనం,విఐపి సిఫార్సు లేఖలమీద్ జారీచేసే టికెట్లు వెయ్యి రూపాయలకు పెంచారు.అవి వైకుంఠ ద్వార దర్శనం వుండే 2 వ తేదీ వరకు కొనసాగుతాయి అని ఆలయ అధికారులు తెలిపారు.ఇలా జారీ అయ్యే టికెట్లు నేడు నాలుగు వేలవరకు బ్లాక్ జరివినట్లు దర్శనం కొందరు భక్తుల సమాచారం .ఇలా ఎన్నో సమస్యలు ఎదుర్కొని అవస్థలు పాలైన సామాన్య భక్తులు ఇన్నీ నిబంధనలు,ఇంత అవస్థలు పడి స్వామి వారి దర్శనం కూడా దొరకని స్థితి ఉన్న తిరుమల ఇక రావటం కష్టం అనే భావము నింపుకుంటున్నారు .ఎవరో ఎందుకో ఇలాంటి భావం వచ్చేలా చేస్తున్న ప్రయత్నం ఫలిస్తోన్నట్లే కన్పిస్తోందని హిందు పరిరక్షణ సంఘాలు అనుమానిస్తున్నాయి.లేకుంటే అగమ శాస్త్రప్రకారం శ్రీవారి ప్రసాదం తిరుమలనుండి తీసుకెళ్ళితేనే పవిత్రత,పరమార్థం.ఆ మహాప్రదాదాన్ని వివిధ ప్రాంతాల్లో కౌంటర్ల ద్వారా అమ్మకం చేసేందుకు ప్రసాదం స్వీటా అని వారు ప్రశ్నిస్తున్నారు.ఇ

ంకా ఎన్నో సమస్యలు, సామాన్య భక్తులకు ఎన్నో కష్టాలు. ఎటొచ్చి ధనవంతులు,పరపతి కలిగిన వారు స్వామివారిని ఎప్పుడైనా దర్శించగలరు.కొద్ది మందిని మాత్రమే స్వామి దర్శనానికి అనుమతించినప్పటికీ హుండీ ఆదాయం కోట్లలో ఉండటమే దీన్ని రుజువు చేస్తోంది. ధార్మిక వాదులు అభిప్రాయం ప్రకారం ట్రస్ట్ బోర్డ్ లో ధార్మిక వాదులుంటేనే సప్తగిరులపై ధార్మికత కాపాడపడుతుంది.లేదంటే వ్యాపార కేంద్రాలుగా మారతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏమైనా తిరుమలను కలియుగ దైవం మాత్రమే రక్షించు కుంటారని వారు కోరుతున్నారు. ఈ విషయంలో సర్వమత సౌభ్రాతృత్వం కలిగిన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకుని ప్రముఖ అధ్యాత్మిక గురువులు, మఠాధిపతుల సమావేశం ఏర్పటు చేసి తిరుమల ప్రాశస్త్యం, ఆగమశాస్త్ర విరుద్ధమైన నిర్ణయాలను నిలవరిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హిందూ ధార్మికవాదులు,భజనకోటి కోరుతున్నారు.

# 69వ వార్డు నూతన కమిటీతో కెఎన్ఆర్



గాజువాక : షిలానగర్ లో గల శ్రీ లలిత దుర్గాదేవి ఆలయంలో వార్డు నూతన కమిటీ అధ్యక్షుల చందు , వార్డు ఇంచార్జ్ శ్రీను ఆద్వర్యంలో సోమవారం నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్జి.నరసింగరావు ముఖ్య అతిదిగా పాల్గొని వార్డు నూతన కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కమిటీతో అయోద్య శ్రీ రామ నూతన ఆలయ నిర్మాణానికి నిధి సమర్పణ ఉద్యమంలో పాల్గొనే వారి వివరాలు సేకరించాలని, ఈ మహ ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొని 2021 సం. జనవరి 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఇంటింటికి వెల్లి అయోద్య రామమందిర కరపత్రాలను ఇచ్చి, వారినుండి ఆలయ నిర్మాణానికి నిధి సమర్పణ 10 రూపాయల నుండి ఇచ్చే వారి ఇష్ట ప్రకారం, స్థోమత మేరకు ఎంతైనా సమర్పించుకునే అవకాశం విశ్వహిందూ పరిషత్ ట్రస్టు వారు కల్పించారని చెప్పారు. ప్రతి ఒక్కరికి వెంటనే రసీదు కూడా ఇవ్వాలని సూచించి, 69వ వార్డు నుండి కనీసం 200 మంది భక్తులు పార్టీలకు అతీతంగా అందరూ కలసి అయోద్య నూతన రామాలయ నిది సమర్పణ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్య క్రమంలో వార్డులో గల సీనియర్ నాయకులు జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబరు శ్రీరాం మూర్తి, మాజీ వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులు వర్మ, ప్రదాన కార్యదర్శి గోపి,ఉపాధ్యక్షులు చిన్నా, కార్యదర్శి గోపిశెట్టి.నరసింగరావు, మహిళా మోర్చా నాయకురాలు వెంకట రమనమ్మ, 68వ వార్డు అధ్యక్షులు అప్పలరాజు పాల్గొన్నారు.



పోలాకి మండలం, బెలమర పొలవలస, ప్రియగ్రహారం గ్రామాల్లో జగనన్న ఇల్లు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య (చిన్నబాబు) ముఖ్య అతిథిగా హాజరై ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# బాధితులకు జనసేన నాయకుడు సందీప్ రూ.10వేలు ఆర్థిక సహాయం

భీమునిపట్నం : భీమిలి జోన్ 3వ వార్డు ఎగువపేటలో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా గనగళ్ల సత్యవతి అనే మత్స్యకారుల మహిళ పెంకుటిల్లు దగ్ధమైన ఘటన విధితమే. కాగా ఈ విషయం తెలిసిన జనసేన నాయకుడు సందీప్ బాధిత కుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ అయి పెంకుటిల్లు కాలిపోయి రూ. 3లక్షల ఆస్థి నష్టం జరిగిందనీ ఈ విషయం చాలా బాదాకరమని అన్నారు.

బాధితులు కు జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం నష్టపోయిన కుటుంబం కు నష్ట పరిహారం ఇప్పించాలని, అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# 'పేదలందరికి ఇల్లు' గృహ నిర్మాణ కార్యక్రమానికి

## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అధీప్‌రాజ్

పరవాడ : పరవాడ మండలంలో ఈ.బోనంగి, పరవాడ, వెన్నలపాలెం లో సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు లో భాగంగా "పేదలందరికి ఇల్లు" కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ చేతుల మీదుగా గృహ నిర్మాణానికి శంకు స్థాపన చేసి అనంతరం లబ్ధిదారుల అందరికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్ మాట్లాడుతూ ప్రతి అర్హత ఉన్న ప్రతి పేద వారికి ఇళ్లు లేని పెదలందరికి ఇల్లు కల్పించటమే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యంమ్మన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి తమ పాదయాత్రలో పేదవారి కష్టాలను చూసి పేదలందరికి ఇళ్ల పట్టాలను అందించే మహోన్నతమైన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పెందుర్తి నియోజకవర్గంలో 6,982 మంది లబ్ధిదారులు వున్నారన్నారు. పరవాడ మండల మొత్తం మీద 2052 మంది లబ్ధిదారులు వున్నారన్నారు. అందులో ఈ రోజు ఈ బోనంగి లో 111 మందికి, పరవాడ 278, వెన్నలపాలెం 108 , పి. ఎస్ బోనంగి 52, గొర్లివానిపాలెం 154, కలపాక 106, మంది లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. కాలనీల ఏర్పాటు గతంలో బలహీన వర్గాల గృహ సముదాయాల్లా ఉండేవని, ఎలాంటి వసతులు లేని అగ్గిపెట్టెలాంటి, డబ్బాలాంటి ఇల్లు ఉండేవని ఇప్పుడు విశాలమైన రోడ్లు పార్కులు అత్యంత అధునాతన టెక్నాలజీతో బెడ్ రూమ్, పెద్ద హాలు, కిచెన్, వరండా, టాయిలెట్స్ సదుపాయాలు సమకూరుతున్నాయని అన్నారు. ప్రతి లబ్ధిదారుకు ఇల్లు కట్టించి , దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు తెల్లకార్డు



అర్హతగా ఎంపిక చేసి ప్రతి ఒక్కరికి విక్రయ దస్తావేజులు రూపంలో రిజిస్ట్రేషన్ చేసి అక్క చెల్లెమ్మలకు అందజేయడం ఒక విజన్ ఉన్న నాయకుడుగా జగనన్న చిరస్థాయిగా నిలిచిపోతారని వ్యాఖ్యానించారు. ఎవరికైనా అర్హత ఉండి కూడా ఇళ్ల పట్టా రాకపోతే వాలంటీర్లకు తెలియజేయాలని అప్లికేషన్ పెట్టిన 90 రోజుల్లో పట్టా ఇస్తామని చెప్పార.సుదీర్ఘ పాదయాత్రలో నవరత్నాల్లో చెప్పిన ప్రతి ఒక్కటీ అమలు చేసి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందజేసి 99శాతం లబ్ధి చేకూర్చారని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని ప్రశంసించారు. ప్రమాణస్వీకారం చేసిన మొదటి రోజు నుంచి ప్రతి క్షణం ఆయన ప్రజల కోసం పాటు పడుతున్నారని అని అన్నారు. రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపుడి భగవాన్ జైరాం, పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి పి.ఎస్ రాజు గారు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్య కళ, పరవాడ మండల ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, తహసీల్దార్ బి.వి రాణి, పరవాడ ఎంపీడీవో హేమసుందరరావు, ప్రభుత్వ అధికారులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు మండల పార్టీ అధ్యక్షులు సిరిపురపు అప్పలనాయుడు, పెందుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ దేవి సాంబ మూర్తి, వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, పరవాడ మాజీ వైస్ ఎం.పి.పి చింతకాయల ముత్యాలు, బొంది అచ్చిబాబు, వెన్నెల అప్పారావు, వెన్నెల సన్యాసిరావు, పైల సత్యనారాయణ, మాజీ ఆర్ఇసిఎస్ ఛైర్మన్ చల్ల కనకరావు, పైల హరీష్, పరవాడ మండల యూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టి శేఖర్, కుంద్రాపు సీతా రామయ్య, బురద రాజు , బూస అప్పలరాజు, పెద్దింటి తాతజి, పరవాడ మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన రామారావు,గెడ్డం ఉమా,నదియా,ఆశాలత,లక్ష్మీ, బంధం నాగేశ్వరరావు, పల్లా గోవింద్, వెన్నెల నర్సింగరావు, పైల అప్పారావు,పైల నరేష్, చీపురుపల్లి శ్రీను, పైల పైడం నాయుడు, గ్రామ వాలంటీర్స్, సచివాలయం సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అధీప్‌రాజ్

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## - 30 వ వార్డు సచివాలయన్ని సందర్శించిన ఎమ్మెల్యే వాసుపల్లి



పూర్ణా మార్కెట్: విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్. ఇందిరా ప్రియ దర్శిని మునిసిపల్ స్టేడియం లో ఉన్న 26పాత/35కొత్త వార్డ్ సచివాలయాన్ని సందర్శించి అడ్మిన్ & స్టాఫ్ తో మాట్లాడి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ & కార్పొరేటర్ అభ్యర్థి అలుపన కనకరెడ్డి, మాజీ యూత్ లీడర్ విళ్లూరి భాస్కర రావు, రాష్ట్ర యూత్ సెక్రెటరీ అదివిష్ణు, యాసిన్, మాన్యాల శ్రీనివాస్, నౌషాద్, బోనీ దేవా, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న దక్షిణంలో ఇళ్ల పట్టాల పండుగ



వన్ టౌన్: విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ అందరికీ ఇల్లు పథకం ద్వారా సుమారుగా 40,000 మందికి ఇళ్ల పట్టాలు ఈ నెల30వ తేదీ న పంపిణీ కి విశాఖ దక్షిణం లో ఇందిరా ప్రియ దర్శిని మునిసిపల్ స్టేడియాన్ని సందర్శించి తగు సదుపాయాలు ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులు జోనల్ కమిషనర్ ఫణిరామ్, డీఈఈ సంతోషి కుమారి, ఏఈఈ ఉషారాణి లకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ & కార్పొరేటర్ అభ్యర్థి అలుపన కనకరెడ్డి, మాజీ యూత్ లీడర్ విళ్లూరి భాస్కర రావు, రాష్ట్ర యూత్ సెక్రెటరీ అదివిష్ణు, యాసిన్, మాన్యాల శ్రీనివాస్, నౌషాద్, బోనీ దేవా, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన గిరిజన భూ దాతలు

## యంబి పట్నం లో సభ సక్సెస్,దారి పొడవునా పూలు జల్లి చీరలు పరిచి స్వాగతం

## స్థలాలు ఇచ్చిన వారిని అభినందించిన ఎమ్మెల్యే

## యం.బి.పట్నంలో సభను చూసి మురిసిపోయిన ఎమ్మెల్యే



నర్సీపట్నం : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నాతవరం మండలం శివారు భూమి ఇళ్ల పట్టాలు పంపిణీకి విరాళంగా ఇవ్వడం ఆనంద దాయకం ఆనీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు.సరుగుడు లో గిరిజనులు నివసిస్తున్న గ్రామంలో సుమారుఎకరం న్నర భూమిని ఇచ్చిన ఐదుగురు ఆయన ప్రత్యేకంగా అభినందించారు

అనంతరం గుమ్మడి కొండ గ్రామంలో సభ ప్రశాంతంగా జరిగింది లబ్ధిదారులకు ప్లాట్లను నిల్చోబెట్టి పట్టాలు ఇచ్చారు వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వైఎస్ జగన్మోహన్రెడ్డి దగ్గర చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం పట్టణంలో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సక్సెస్ అయింది గ్రామ పొలిమేర పొలిమేర నుండి వేదిక వరకు అట్టహాసంగా ఆయనను స్వాగతిస్తూ దారి పొడవునా పూలు జల్లి తీసుకొనివెళ్ళారు సభలో వారి సమస్యలను తెలియజేస్తూ అన్ని పరిష్కరించాలని కోరారు ఎమ్మెల్యే సన్మానం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో అన్ని సంక్షేమ పథకాలు కలుపుకొని ఏడు కోట్ల మేర గ్రామానికి ప్రభుత్వం సహాయం చేసిందని తెలిపారు.భవిష్యత్లో అవసరాలన్నీ తీరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్ఐ రమేష్ వైఎస్ఆర్ సీపీ నాయకులు పైల సునీల్ ,ఎ.జమీలు,శెట్టి నూకరాజు తో పాటు హౌసింగ్ అధికారులు ఎన్ ఆర్ జి యస్ ఏపీఓ చిన్నారావు,అధికారులు అధిక సంఖ్యలో గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# ఆన్లైన్ సమస్యలను పరిష్కరించండి

## ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ని కోరిన

## - వైసీపీ నాయకులు శరగడం సిమ్మి నాయుడు



చోడవరం : గ్రామీణ ప్రాంతాల్లో చాలాచోట్ల రేషన్ కార్డు, ఆధార్, పట్టాదారు పాసు పుస్తకాలు తదితర వాటిలో తప్పులు దొర్లుతూ ఉండడం వలన కొన్నిచోట్ల అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని, అలాంటివాటిని గుర్తించి ఆన్లైన్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీని అడ్డారు వైసిపి సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు కోరారు. మండలం లోని గంధ వరం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఎమ్మెల్యే ధర్మశ్రీ చేస్తున్న కృషిని అభినందించారు.

## సువర్ణావకాశంగా చెత్త నిర్వహణ: ఉపరాష్ట్రపతి

### సీపెట్‌ను సందర్శించిన వెంకయ్యనాయుడు

విజయవాడ: స్వచ్ఛభారత్ స్ఫూర్తిగా ప్లాస్టిక్‌పైనా ప్రజా ఉద్యమం రావాలని.. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్‌పై జనజాగృతి అవసరమని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. ప్లాస్టిక్‌తో ఇబ్బంది లేదని.. వినియోగంలో ప్రజల వైఖరితోనే అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.

ప్రకృతితో ప్రేమగా ఉండాలని హితవు పలికారు. విజయవాడ నగర శివారులోని సూరంపల్లిలో ఏర్పాటు చేసిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(సీపెట్) కేంద్రాన్ని ఉపరాష్ట్రపతి సందర్శించారు. సీపెట్ ప్రాంగణంలో మొక్కలు నాటిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనను వెంకయ్య నాయుడు పరిశీలించారు.

## వైఎస్సార్ కప్ ఆటగాళ్లతో సమావేశమై అభినందనలు తెలిపిన ఉత్తర నియోజకవర్గ నాయకులు



సీతమ్మధార : ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్న వైస్సార్ కప్ లో క్రికెట్ టోర్నీలో మొదట లెవెల్ లో విజయం సాధించిన ఆటగాళ్లతో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు సూచన మేరకు వైస్సార్ పార్టీ నాయకులు సమావేశయ్యారు . ఈ సందర్భంగా 14 వార్డు నాయకులు కె అనిల్ కుమార్ రాజు మాట్లాడుతూ మొదట విడతలో విజయం సాధించిన వారిని అభినందించారు. అలాగే తరువాత ఆడబోయే ఆటలో విజయం సాధించాలంటే తగిన సాధన చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్. బాణాల శ్రీనివాస్, పీలా వెంకట లక్ష్మి, కట్టుమురి సతీష్, షేక్ జుబైర్, నీలిరవి, తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ జిల్లాలో మావోయిస్టుల ప్రభావం తగ్గింది

*- గిరిజనుల్లో అవగాహన పెంచేందుకు ఇప్పటికే కమ్యూనిటీ పోలీసింగ్ పేరిట ప్రత్యేక కార్యక్రమాలు - సైబర్ నేరాలకు పై అడ్డుకట్ట వేస్తాం*



విశాఖపట్నం : కరోనా నియంత్రణలో భాగంగా ఫ్రంట్ వారియర్స్ గా వైద్య సేవ లు నిపుణులు, పారిశుద్ధ్య కార్మికులతో పాటు పోలీసులు తీవ్రంగా శ్రమించారు. విశాఖ జిల్లాలో మావోయిస్టుల ప్రభావం తగ్గిపోయిందని రూరల్ ఎస్పీ బి. కృష్ణారావు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.చాలా చోట్ల కేడరే తప్పితే లీడర్ల సంఖ్య తగ్గిందనేది తమ పరిశీలనలో తేలిందని, భవిష్యత్తులో రిక్రూట్‌మెంట్ అనేది కూడా ఉండబోదని ఆయన తేల్చి చెప్పారు.

మావోయిస్టుల ఉనికి కోసం వారి ఆరాటం అని, ఇన్ఫార్మర్ల పేరిట అమాయక గిరిజనులను మట్టుబెడుతుండడం దారుణం అని అన్నారు. ఒడిశా పోలీస్ శాఖసహాయంతో చేపట్టిన పలు ఆపరేషన్లు విజయవంతమయ్యాయని అన్న ఆయన భవిష్యత్తులోనూ ఒడిశాలో జాయింట్ ఆపరేషన్ కొనసాగుతా యన్నారు.

జిల్లాలో ఈయేడాది పోలీసుల పనితీరు, నేరాల నమోదు, కేసుల పరిష్కారం వంటిఅంశాలపై రూరల్ ఎస్పీ సోమవారం మీడియా సమావేశం ద్వారా వార్షిక నివేదిక చదివి వినిపించారు. ఈసందర్భంగా ఆయన మిడియా సమవేశంలో మాట్లాడుతూ గిరిజనుల్లో అవగాహన పెంచేందుకు ఇప్పటికే కమ్యూనిటీ

పోలీసింగ్ పేరిట పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విలేజ్ విజిట్స్ పేరిట పోలీస్ శాఖ పనితీరుతో పాటు అమలు చేస్తున్న పలుకార్యక్రమాలను గ్రామాల్లో చెబుతున్నట్టు తెలిపారు. గతేడాది కంటే ఈ సారి సైబర్ క్రైం నేరాల నమోదు అతి స్వల్పంగానే అధికం అయినప్పటికీ కేసుల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నట్టు చెప్పారు. సైబర్ నేరాల నియంత్రణకు ఈ-రక్షాబంధన్ తో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించి నట్టు చెప్పారు. అయినప్పటికీ ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నేరం జరగకముందే అప్రమత్తతో వ్యవహరించాలని కోరారు. మహిళా సంబంధిత నేరాలు, హత్యలు వంటి అంశాల్లో పోలీసులు తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. పోలీసులూ కష్టపడ్డారు. కరోనా మహమ్మారి నియంత్రణలో భాగంగా ఫ్రంట్ వారియర్స్ గా వైద్య సేవ నిపుణులు, పారిశుద్ధ్య కార్మికులతో పాటు పోలీసులు కూడా విశాఖ జిల్లాలో ఎంతో కష్టపడ్డారని ఎస్పీ కృష్ణారావు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 499 మంది సీరియస్ కరోనా బారిన పడగా, నలుగురు మృతి చెందడం బాధగా ఉందని, వారి సేవలను పోలీస్ శాఖ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని స్పష్టం చేశారు.

అదే విధంగా గత మేలో ఏర్పాటైన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పనితీరు కూడా జిల్లాలో అద్భుతంగా ఉందని ఎస్పీ కొనియాడారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 137 కేసులు నమోదు కాగా, 1646టన్నుల అక్రమ ఇసుకను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అదే విధంగా అక్రమ మద్యం సరఫరాను నియంత్రిస్తూనే ఈ ఏడాది ఇప్పటి వరకు 6,44,620టన్నుల బెల్లం ఊటను ధ్వంసం చేయగలిగామన్నారు. రోడ్డు మార్గంలో గంజాయి కరోనా నేపథ్యంలో రైళ్ల రాకపోకలు తగ్గిపోవడంతో అక్రమార్కులు రోడ్డు మార్గంలో గంజాయి రవాణా చేస్తున్నట్టు ఎస్పీ తెలిపారు.




అయినప్పటికీ గట్టి నిఘా పెట్టామని తెలిపారు. ఇటీవల జిల్లాలో జరిగిన దారి దోపిడీ కేసును కూడా త్వరలోనే చేధిస్తామన్నారు. అదే విధంగా మావోయిస్టులకు సంబంధించి ఈ ఏడాది 27కేసులు నమోదయ్యాయని, అన్ని కేడర్లకు సంబంధించిన ఏడుగురు మృతి చెందారని, 65 మందిని అరెస్టు చేశామని, 14మంది లొంగి పోయారని, పలువురిపై కేసులు నమోదు చేశామన్నారు. 765గుట్కా కేసులు, 786 పేకాట కేసులు, వివిధ రకాల తగాదాల్లో భాగంగా 30 హత్య కేసులు నమోదయ్యాయన్నారు. అలాగే బాదిలీ అఫెన్స్ పేరిట 739, మహిళలపై దాడులకు సంబంధించి 459, 59 సైబర్ క్రైం నేరాలు, 91చోట్ల చోరీలు, వాటిలో అన్నీ కలిపి 153కేసులకు పరిష్కారంగా 51శాతం రికవరీ సాధించ గలిగామని, 77 ఎస్సీ, ఎస్టీ కేసులు, 739లోడ్డు ప్రమాదాలు, 137డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 1281ఓవర్ స్పీడ్ కేసులు, 4759డయల్ 100 ఫిర్యాదులందగా, వీటిలో చాలా కేసులకు సంబంధించి అతి తక్కువ సమయంలోనే స్పందించి చర్యలు చేపట్టామని ఎస్పీ చెప్పారు. 30 పెట్టీ కేసులతో పాటు కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ సంబంధించి 46 కేసులు నమోదు కాగా జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు అన్ని రకాల కేసుల్లోనూ 4783మందికి శిక్ష పడేలా నేరాన్ని రుజువు చేయగలిగామన్నారు. లోక్ అదాలత్ ద్వారా 3226కేసులు పరిష్కారమయ్యాయని, ఇప్పటి వరకు 82,429వేల కేజీల గంజాయిని ధ్వంసం చేయించామని, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా

ఎంతో మందికి సేవ చేయగలిగామని ఎస్పీ చెప్పారు. ప్రతి పౌరుడూ ఓ పోలీసేనని, ప్రజల సహకారంతోనే ఏదైనా చేయగలమని, ఈ కొత్త సంవత్సరం అందరి కళ్లలో కాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

అదే విధంగా పలు కేసుల్లో ప్రతిభ కనబర్చిన సీసీఎస్, నర్సీపట్నం, అనకాపల్లి సీజలతో పాటు ఇతర విభాగాల సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా ప్రోత్సాహం అందజేశారు. కార్యక్రమంలో ఐపీఎస్లు రాహుల్ దేవ్ సింగ్, తులార్, సతీష్ కుమార్ తో పాటు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విఎంఆర్డిఏ చేపట్టిన ఎన్.ఎ.డి ఫ్లై-ఓవర్ ( పై వంతెన) నిర్మాణ పనుల వేగవంతం కావాలి

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖమాత్యులు బొత్స సత్యనారాయణ**

**విశాఖను సుందర నగరంగా తీర్చిదిద్దడంలో మరియు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలి**

**పర్యాటక మరియు సాంస్కృతిక శాఖమాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి)**




గోపాలపట్నం : విఎంఆర్డిఏ చేపట్టిన ఎన్ఏడి ఫ్లై-ఓవర్ (పై వంతెన) నిర్మాణ పనుల పురోగతి పై సోమవారం నాడు క్షేత్రస్థాయిలో పరిశీలించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖమాత్యులు శ్రీ బొత్స సత్యనారాయణ గారు.

మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు ఐఏఎస్, ఇపిసి కాంట్రాక్టర్ ప్రతినిధులు తో పూర్తి ఎగువ రోటరీ (ఫ్లైఓవర్ ) కి సంబంధించి అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో జరిగిన క్షేత్రస్థాయి పరిశీలనలో తెలియజేసిన విధంగా ఎగువ రోటరీ పనులను డిసెంబర్ మాసంత్రానికి పూర్తి చేయడం జరిగిందని తెలియజేసారు. ఇప్పటికే విమానాశ్రయం నుంచి గోపాలపట్నం వైపు మరియు ఎన్ఎస్‌టిఎల్ వైపు ట్రాఫిక్ ను అనుమతించడం జరిగిందని తెలియజేశారు. అప్పర్ రోటరీ కి సంబంధించి పనులు పూర్తి అయిన సందర్భంగా ఎన్ఎస్‌టిఎల్ నుంచి మరిపాలెం వైపు మరియు విమానాశ్రయం వైపు ట్రాఫిక్ ను అనుమతించ వలసిందిగా ఆదేశాలు జారీ చేసారు. దీనితో ఫ్లైఓవర్ నాలుగు వైపులా ట్రాఫిక్ ను అనుమతించినట్టు అయిందని తెలియజేశారు. అదేవిధముగా అప్పర్ రోటరీ కి సంబంధించి విద్యుతికరణ మరియు పెయింటింగ్ పనులను 15 రోజులలో పూర్తి చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. నాలుగు దిక్కుల ట్రాఫిక్ ను అనుమతించినందున, దిగువ రోటరీ పనులు త్వరతగతిన పూర్తిచేసి జనవరి 31 , 2021 నాటికల్లా దిగువ రోటరీ కూడా ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించడం జరిగింది. దానితో పాటు సుందరీకరణ పనులు కూడా జనవరి నాటికీ పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. అనంతరం పర్యాటక మరియు సాంస్కృతిక శాఖమాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి) మాట్లాడుతూ... విశాఖను సుందర నగరంగా తీర్చిదిద్దడంలో మరియు మౌలిక సదుపాయాల కల్పనకు విఎంఆర్‌డిఏ కృషి చేయాలని అధికారులను



కోరారు.

తదుపరి దిగువ రోటరీ కి సంబందించిన పనులు ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాలమేరకు శర వేగంగా జరుగుతున్నాయని, ఎర్త్ వర్కింగ్, బీటీ, రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేస్తే పూర్తి గా ప్రాజెక్ట్ అందుబాటులోకి తీసుకొని వచ్చే వీలు ఉంటుందని మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు, తెలిపారు. ఇపిసి ఏజెన్సీకి కాలపరిమితిని ఇచ్చినట్టు, విధించిన కాలపరిమితులను ఖచ్చితంగా పాటించడం ద్వారా దిగువ రోటరీ పనులను అన్ని రకములగా పూర్తి చేసి, పురపాలక శాఖ మంత్రివర్యుల ఆదేశాలమేరకు జనవరి -2021 చివరి నాటికల్ల దిగువ రోటరీ కూడా విశాఖ నగరవాసులకు వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ వినయ్ చంద్, జివియంసి కమిషనర్ సృజన, మల్ల విజయ ప్రసాద్, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బంది మరియు కాంట్రాక్టర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాలు తొలగించడంలో

# జోన్ -4 టౌన్ ప్లానింగ్ అధికారుల రూటే సెపరేటు

కంచరపాలెం : జోన్ -4 పరిధి లో తెరచాటున అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు చేపడితే టౌన్ ప్లానింగ్ అదికారులకు సమాచారమివ్వాల్సిన వార్డు చైర్మెన్ లు అక్రమ నిర్మాణ దారుల వద్ద కాసులు దండుకొని తెరచాటున అక్రమ నిర్మాణాలకు ప్లాన్ ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే జీవీఎంసీ కమిషనర్ గా సృజన బాద్యతలు చేపట్టినప్పటినుండి అక్రమ నిర్మాణలపై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో బాగంగా ఆరోపణలు ఎదుర్కుంటున్న అధికారుల నుండి కింది స్థాయి చైర్మెన్ ల వరకు స్దాన చలనం చేశారు. అయిన జీవీఎంసీ జోన్ -4 అదికారులకు ఇదేమి పట్టనట్లు కనిపిస్తుంది. మరోపక్క గ్రామల్లో పర్యటించి అక్రమ నిర్మాణాలు గుర్తిస్తే సదరు నిర్మాణ దారునికి నోటీసులు జారీ చేసి టౌన్ ప్లానింగ్ అదికారులకు సమచారమివ్వాల్సిన సచివాలయం కర్యదర్శులు ప్రేక్షక పాత్ర పోషిస్తుండటంపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారుల ప్రమేయం వుందా ... ! అనే ప్రశ్న వినిపిస్తుంది.ఇటీవలే జీవీఎంసీ 53 వ వార్డు పరిధి హుస్సేన్ నగర్ ప్రాంతంలో నాలుగు అడుగుల రహదారి కి అనుకొని ఒక వ్యక్తి నాలుగు అంతస్తుల గ్రూప్ హౌస్ నిర్మాణం చేపట్టాడు. సదరు నిర్మాణానికి వార్డు చైర్మెన్ గా విదులు నిర్వహిస్తున్న రాము ముడుపులు పుచ్చుకొని అక్రమ నిర్మాణానికి ప్రోత్సహిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. చిన్నపాటి రహదారి సమీపంలో బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపట్టడంతో స్థానికులు స్పందన ద్వార పిర్యాదు చేసిన జోన్ -4 టౌన్



ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవటం కొస మెరుపు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణలపై చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణంపై పూర్తి స్థాయిలో విచారణ చేపడితే కొంత మంది అవినీతి అధికారుల పేర్లు తెలుస్తాయని ఆదిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మహిళా సాధికారతతో సుస్థిర ప్రగతి సాకారం

### *ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి*

ఆంధ్రాయూనివర్శిటీ : మహిళా సాధికారతతో సుస్థిర ప్రగతి సాధ్యపడుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ ఆచార్యులు డాక్టర్ టి.షారోన్ రాజు రచించిన ' విమెన్ ఎడ్యుకేషన్ అండ్ ఎంపవర్‌మెంట్' పుస్తకాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మహిళలకు విద్య ఎంతో ఆవశ్యకమని, ఈ దిశగా వర్సిటీ పూర్తిస్థాయిలో కృషిచేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల బధ్రత, సంక్షేమం, సాధికారతకు పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి మహిళాభ్యుదయానికి బాటలు వేస్తున్నారన్నారు. పుస్తక రచయిత డాక్టర్ షారోన్ రాజును అభినందించారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ నేడు మహిళలకు లభిస్తున్న ప్రోత్సాహం, సహకారం, గుర్తింపు అపారమన్నారు. పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, డాక్టర్ క్రిష్ణమంజరి పవార్‌లు మాట్లాడుతూ అట్టడుగు, అణగారిన వర్గాలు, మహిళల అభ్యున్నతికి ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించడం శుభపరిణామమన్నారు. మహిళలకు విద్య ఎంతో ఆవశ్యకమన్నారు. ఉన్నత విద్య అపార అవకాశాలను కల్పిస్తుందనే వాస్తవాన్ని, మహిళా విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ డాక్టర్ షారోన్ రాజు పుస్తక రచన చేయడం శుభపరిణామమన్నారు.

పుస్తక రచయిత డాక్టర్ టి.షారోన్ రాజు పుస్తకాన్ని వివరిస్తూ మహిళా విద్య-సాధికారత ప్రాధాన్యతను వివరిస్తూ ప్రముఖంగా భారతీయ విద్యా వ్యవస్థ, పంచవర్ష ప్రణాళికలలో మహిళా విద్యకు అందించిన ప్రాధాన్యత, ప్రోత్సాహం, మహిళల హక్కులు, మహిళల సాధికారత-దృక్కోణాలు, మహిళా విద్య ఫలితాలు-ప్రతికూలతలతోపాటు జాతీయ విద్యా విధానంలో మహిళా విద్య ఆవశ్యకత తదితర అంశాలను పుస్తకంలో వివరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com